మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



విలేకరులు కావలెను

ప్రజావాణి

Ph:9440032006



| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 16.03.2026 | సంపుటి : 01 | సంచిక : 70 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 16.03.2026 | Volume : 01 | Issue : 70 | Pages : 08 | Cost : 2/- |




మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY





| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 16.03.2026 | సంపుటి : 01 | సంచిక : 70 | పేజీలు : 08 | వెల : 2/- |
| RAJANNA SIRICILLA | MONDAY | 16.03.2026 | Volume : 01 | Issue : 70 | Pages : 08 | Cost : 2/- |


## బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

● కొన్ని సభ్యదేశాలు భాగస్వాములుగా ఉండడమే కారణం : విదేశాంగ శాఖ




**న్యూఢిల్లీ , మార్చి 15:**ఇరాన్ యుద్ధంపై బ్రిక్స్ ఏకాభిప్రాయం సాధించలేక పోయింది. సంయుక్త ప్రకటనను విడుదల చేయడంలో విఫలమైంది. కొన్ని సభ్యదేశాలు

మిగతా2లో...

## టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

**హైదరాబాద్, మార్చి 15:**టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఇవాళ గాంధీ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా పాల్గొన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకురాలు

మిగతా2లో...



## అందరం కలిసుందాం మతసామరస్యాన్ని
# పెంపొందిద్దాం

● అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం : ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 15:** సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హాఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్

మిగతా2లో...




# మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

- ఆరుగురికి పాజిటివ్.. డ్రగ్స్ పార్టీ జరుగుతుండడంతో పకడ్బందిగా ఈగల్ టీం సోదాలు కాల్పులు, మాదక ద్రవ్యాల సరఫరాపై దర్యాప్తు జరుగుతోంది ఈగిల్ అధికారులు ఎంపి మహేష్‌పై సిఎం చంద్రబాబు ఆగ్రహం

## అన్నమయ్య జిల్లాలో దారుణం



**అన్నమయ్య జిల్లా/పుంగనూరు, మార్చి 15:** నిన్నటి వరకు ఆ ఇంట్లో నవ్వులు వినిపించాయి.. పిల్లల ఆటలు కనిపించాయి. కానీ, ఆదివారం ఉదయం ఆ తలుపులు తెరుచుకున్నప్పుడు కనిపించిన దృశ్యం మాత్రం గ్రామాన్ని కన్నీళ్లలో ముంచెత్తింది. ఒక చిన్న

మిగతా2లో...

## మోగిన ఎన్నికల
# నగారా

నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు

తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల

పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు

మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్

ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక



**న్యూఢిల్లీ , మార్చి 15:** దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది.అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో

మిగతా2లో...

## ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !




**హైదరాబాద్, మార్చి 15:** అసెంబ్లీ ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులను కష్టాల పాలు చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ సర్కార్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దిగొచ్చిన రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని

మిగతా2లో...



## నేటి నుంచి అసెంబ్లీ


● ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ ● 20న రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్, మార్చి 15:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు.

మిగతా2లో...

## డ్రగ్స్ పరీక్షలకు
# సిద్ధం

- మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






## మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

పూర్తి డీపీఆర్‌ను విడుదల చేయని ప్రభుత్వం

జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, మార్చి 15:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం తెలంగాణలో చిన్న మోదీలా ఉందని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళన పేరుతో దాని పరివాహక ప్రాంతాల్లోని భూములను ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని కవిత ఆరోపించారు. ఇప్పటి వరకు మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి డీపీఆర్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదని, పూర్తి వివరాలు ఇవ్వకపోవడం వెనుక మోసం ఉందని విమర్శించారు. మూసీ ప్రాజెక్టు

మిగతా2లో...

# అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అఫ్సన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు.మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు.

# మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్, మార్చి 15:** మొయి నాబాద్ ఫాం హౌస్‌లోని డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆదివారం ఈగిల్ అధికారులు బృందం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఫాం హౌస్‌లో మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలతో పాటు పెద్ద మొత్తంలో మద్యంతో పార్టీని జరుపుకుంటున్నట్లు అధికారులకు సమాచారం అందండంతో పోలీసు బృందం ఫామ్‌హౌస్ ఆవరణను చుట్టుముట్టామని, ఒక మహిళతో సహా 11 మంది వ్యక్తులు మద్యం, మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలను సేవిస్తున్నట్లు గుర్తించామన్నారు. పోలీసులు లోపలికి వెళుతున్న క్రమంలో తుపాకీ కాల్పులు జరిగాయన, పోలీస్‌లు కాల్పులు ఆపాలని హెచ్చరించడంతో కాల్పులు ఆగిపోయాయని తెలిపారు. ఈ క్రమంలో అక్కడే ఒక వ్యక్తి చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉండటం కనిపించిందని, వెంటనే ఆయుధంతో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, మరొక వ్యక్తి చేతిలో ఖాళీ కార్ట్రిడ్జ కేసులు పట్టుకుని ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో తుపాకి పట్టుకున్న వ్యక్తి నమిత్ శర్మ, ఖాళీ కార్ట్రిడ్జ్ కేసులు పట్టుకున్న సిల్వేరి శరత్ కుమార్‌గా గుర్తించినట్లు వెల్లడించారు. వారి నుండి పాయింట్ 32 క్యాలిబర్ రివాల్వర్ (జర్మనీలో తయారు చేయబడింది) తో పాటు, ఖాళీ కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ పరీక్ష నిమిత్తం తుపాకీ కాల్పుల అవశేషాల నమూనాలను కూడా సేకరించినట్లు చెప్పారు. సోదాల సమయంలో, నిందితుడు సిల్వరి శరత్ కుమార్ నుండి 0.26 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మాదకద్రవ్యాన్ని కౌశిక్ రవి ద్వారా సేకరించినట్లు అతను అంగీకరించినట్లు చెప్పారు. నిందితుల్లో 11 మంది వ్యక్తులకు మాదకద్రవ్యాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఫామ్‌హౌస్ నుంచి భారీ మొత్తంలో మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు. **ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు. **ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్** దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్ కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది.**కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్** గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం) గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

# కేరళ ఎన్నికలకు సీపీఐ(ఎం) సిద్ధం

## 56మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు




**తిరువనంతపురం మార్చి 15:** కేరళలో అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్)కు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తొలి జాబితాను ఆదివారం విడుదల చేసింది. తాను పోటీ చేస్తున్న 81 స్థానాల్లో (ఆరుగురు స్వతంత్రులు సహా), సీపీఐ(ఎం) 56 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను నిలబెట్టింది. ఈ నిర్ణయం వారిపై పార్టీ విశ్వాసాన్ని, తన శాసనసభ్యులపై ప్రజల్లో అభిమానం ఉందనే నమ్మకాన్ని ప్రదర్శిస్తుందని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. 2021లో 10 మంది మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించగా, ఈ ఎన్నికల్లో 12 మందికి అవకాశం కల్పించింది. **ధర్మదం నుంచే విజయన్ పోటీ** ముఖ్యమంత్రి పినరయి విజయన్ కన్నూర్ జిల్లాలోని ధర్మదం స్థానం నుంచి పోటీ చేస్తారు. సీఎంతో పాటు, ఎల్‌డిఎఫ్‌కు చెందిన తొమ్మిది మంది మంత్రులు బరిలో దిగారు. జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలతోపాటు సీనియర్ నాయకులు, కొందరు కొత్త వారు ఉన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్, ఇతర సీనియర్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎర్నాకులం, పాలక్కడ్ సహా ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను తరువాత ప్రకటిస్తారు. **బరిలో సీనియర్ నాయకులు, సిట్టింగ్ మంత్రులు** సిహెచ్ కున్హంబు, కెకె శైలజ, సి రవీంద్రనాథ్ వంటి సీనియర్ నాయకులు బరిలో ఉన్నారు. వి శివన్‌కుట్టి, వీణా జార్జ్, టివిన్ వాసవన్ వంటి పలువురు సిట్టింగ్ మంత్రులు పోటీ చేస్తున్నారు. గతసారి మట్టన్నూర్ నుంచి రికార్డు స్థాయిలో 65,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన కెకె శైలజ ఇప్పుడు పెరవూర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. మాజీ మంత్రి ఎంఎం మణి, స్పీకర్ ఎఎన్ షంసీర్ జాబితాలో లేరు. కెకె జయచంద్రన్ మణి స్థానం నుంచి పోటీ చేస్తుండగా, షంసీర్ స్థానంలో తలస్సేరిలో కారారు రాజన్ పోటీ చేస్తున్నారు. తాలిపరంబా స్థానంలో మహిళా అసోసియేషన్ నాయకురాలు పి కె శ్యామల తన భర్త, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ స్థానంలో పోటీ చేస్తున్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న కొల్లం ఎమ్మెల్యే, నటుడు ఎం ముకేశ్ స్థానంలో ఎస్ జయమోహన్ బరిలో దిగుతున్నారు.**త్రిముఖ పోటీ స్థానాల్లో సిట్టింగ్‌లు** ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, ఎన్డీఏ మధ్య త్రిముఖ పోటీ జరగనున్న నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) తన సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలోకి దింపింది. వట్టియూర్కావులో సీపీఐ(ఎం) అభ్యర్థిగా వికె ప్రశాంత్, నేమోమ్ నుంచి వి శివన్‌కుట్టి పోటీ చేస్తారు. మట్టన్నూర్‌లో, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వికె సనోజ్ బరిలోకి దిగనున్నారు. సీపీఐ(ఎం) మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థులు, సీనియర్ నాయకులు ఈ జాబితాలో ఉన్నారు. కెటి జలీల్, ప్రస్తుత క్రీడలు, వక్ఫ్ మంత్రి వి అబ్దుల్ రహిమాన్, కొల్లంలో సుజిత్ విజయన్ తదితరులు పోటీ చేస్తున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, రాష్ట్రంలోని 140 సీట్లలో 99 స్థానాలను ఎల్‌డీఎఫ్ గెలుచుకుని తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి 2016 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన దానికంటే ఎనిమిది సీట్లు ఎక్కువగా గెలుచుకోవడమే కాకుండా, దాని ఓట్ల వాటాను 43.5 శాతం నుంచి 45.43 శాతానికి పెంచుకుంది.ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) 41 సీట్లు గెలుచుకుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.

# వచ్చే ఐదురోజులు మోస్తరు వర్షాలు..

## ● పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, మార్చి 15:** ఉత్తరప్రదేశ్ నుంచి దక్షిణ ఒడిశా వరకు కొనసాగిన ద్రోణి బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ప్రకటనలో తెలిపిం ది. దీంతో రాష్ట్రంలో వచ్చే ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకావశం ఉన్నదని వెల్లడించింది. ఆదివారం పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు తెలిపింది.సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మ ల్, నిజామాబాద్, సిద్ధిపేట, యాదా ద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జగిత్యాల, రా జన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసినట్టు పేర్కొన్నది.



# బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధంలో భాగస్వాములైనందునే బ్రిక్స్ ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోయిందని విదేశాంగశాఖ తెలిపింది. అయినప్పటికీ సభ్య దేశాలతో సంప్రదింపులు జరుపుతామని చెప్పింది. 'కొన్ని సభ్య దేశాలు పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితిలో భాగస్వాములుగా ఉన్నాయి. అందుకే ప్రస్తుత ఘర్షణపై అవి ఒక ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోతున్నాయి.బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న దేశంగా షెర్పా ఛానల్ ద్వారా సభ్య దేశాలతో భారత్ చర్చలు జరుపుతోంది' అని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం విలేకరులకు తెలియజేశారు. యుద్ధంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధ మున్న ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు బ్రిక్స్‌లో అదనపు సభ్యులుగా కొనసాగుతున్నాయి. ఈ నెల 12న బ్రిక్స్ షెర్పా సమావేశం వర్చువల్‌గా జరిగినప్పటికీ వేర్వేరు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్న కారణంగా సభ్య దేశాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్ ప్రస్తుత ఘర్షణపై సంయుక్త ప్రకటనను విడుదల చేయలేకపోయింది.

# టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ వెస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.

# అన్నమయ్య జిల్లాలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)


అజాగ్రత్త పచ్చని కుటుంబాన్ని క్షణాల్లో మృత్యువు ఒడిలోకి నెట్టేసింది. అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. త్యాగరాజు వీధికి చెందిన మురళి తన ద్విచక్ర వాహనానికి ఇటీవల ఇంజిన్ బోర్ చేయించాడు. బండి సెట్ కావాలంటే రాత్రంతా స్టార్ట్‌లో ఉంచాలని మెకానిక్ చెప్పడంతో ఇంట్లోనే స్టార్ట్ చేసి ఉంచాడు. కుటుంబ సభ్యులతో కలిసి తలుపులు మూసుకుని నిద్రపోయాడు. ఆ చిన్న నిర్ణయం ఆ కుటుంబానికి తిరిగిరాని దుఃఖాన్ని మిగిల్చింది. రాత్రంతా బండి నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ విషవాయువు వారి ప్రాణాలను బలితీసుకుంది.

# నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు. **నిర్వహణ, వసతులు. భద్రతా ఏర్పాట్లు పూర్తి** అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావే శమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహా చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావు తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.

# డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం




**హైదరాబాద్, మార్చి 15:** డ్రగ్స్ పరీక్షలకు తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. మొయినాబాద్ ఫాం హౌస్ మాదక ద్రవ్యాల కేసు సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయన స్పందించారు. మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడటం దురదుష్టకరమన్నారు. "డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం.అలాంటి వారిని రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఈ పరీక్షలు చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను నేను స్వాగతిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తాననీ ఆయన హెచ్చరించారు.

# ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించినట్టు తెలుస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో చర్చించినట్టు సమాచారం.తొలి విడతగా మొత్తం 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్లు బదిలీ చేయనున్నారు. రెండో విడతగా మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ క్రమంలో మొత్తం మూడు విడతల్లో కలిపి రైతుల ఖాతాల్లోకి చేరనున్న సుమారు రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమకానున్నాయి.

# మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజెంటేషన్‌కు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులను పిలిచారని, అయితే మూసీ కారణంగా ఇళ్లు కోల్పోయి నిర్వాసితులవుతున్న వారిని మాత్రం ఎందుకు పిలవలేదని ఆమె ప్రశ్నించారు. 2017లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును తిరస్కరించిన ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ అనుమతులు ఇచ్చిందని అన్నారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

# కామారెడ్డిలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి..

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేపాకుల శివలింగం.
- తెట్టల్‌పాడు గ్రామంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ.
- వ్యవసాయ కూలీల సమస్యలపై పోరాటానికి పిలుపు.
- చిన్న రైతులు కూలీలుగా మారుతున్నారన్న ఆవేదన.



**తిరుమలాయపాలెం,ప్రజావాణి, మార్చి 15:** మార్చి 24, 25 తేదీలలో కామారెడ్డిలో నిర్వహించనున్న అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేపాకుల శివలింగం పిలుపునిచ్చారు. మహాసభల ప్రచారంలో భాగంగా తెట్టల్‌పాడు గ్రామంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేపాకుల శివలింగం మాట్లాడుతూ.. దేశంలో ఒకవైపు మత చాందసవాద ఉన్మాదం, మరోవైపు సరళీకృత పెట్టుబడిదారీ విధానాలు ప్రజలపై, ముఖ్యంగా వ్యవసాయ కూలీలపై తీవ్రమైన దాడులు కొనసాగిస్తున్నాయని అన్నారు. దేశంలో రోజుకు వేలాది చిన్న, సన్నకారు రైతులు భూములు కోల్పోయి వ్యవసాయ కూలీలుగా మారుతున్నారని తెలిపారు. 2025 నాటికి దేశంలో వ్యవసాయ కూలీల సంఖ్య 14 కోట్లకు పైగా చేరిందని, తెలంగాణలో 60 లక్షలకు పైగా ఉందని పేర్కొన్నారు.ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. దేశం అభివృద్ధి చెందుతోందని చెప్పుకుంటున్నా ఆకలి సూచికలో భారత్ వెనుకబడి ఉండటం ఆందోళనకరమని అన్నారు.మార్చి 24, 25 తేదీలలో కామారెడ్డిలో జరిగే మహాసభలు, బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమనపల్లి వెంకటేశ్వర్లు, తుపాకుల నాగయ్య, కొండమీద నరసయ్య, తుపాకుల సైదులు, గొడుగు ముత్తమ్మ, కుంబజడ భారతమ్మ, శేఖర్, శ్రీనివాస్, గొడుగు విజయ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో కార్మికుల సేవలు అమూల్యమైనవి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 15:** గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమైనవి అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్ అన్నారు. ఆదివారం జుక్కల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది, పరిశుద్య కార్మికులకు ఘనంగా శాలువతో సన్మానించారు. కారోబార్ వీరేశం, ట్రాక్టర్ డ్రైవర్ జాఫర్, దీపక్, మారుతి, విజయ్, వంటి పంచాయతీ సిబ్బందిని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్ మాట్లాడుతూ..... గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్య మైనవని అన్నారు. వారి కృషిని గుర్తించి సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ సావిత్రి మాట్లాడుతూ..... గ్రామం అభివృద్ధి చెందాలంటే పంచాయతీ సిబ్బంది కృషి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు గ్రామ సర్పంచ్ సావిత్రి, ఉప సర్పంచ్ ఫిర్దోస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రాజు, బిల్ కలెక్టర్ మనోజ్ కుమార్, ఆశ వర్కర్లు నాగమణి, శ్రీదేవి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 2027 జనాభా లెక్కలు..దేశ అభివృద్ధికి కీలకం...

- అధికారులు పూర్తి అవగాహనతో పని చేసి.. దిగ్విజయంగా పూర్తి చేయాలి.
- జిల్లా కలెక్టర్ ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 15:** 2027 జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి ఎంతో కీలకం అని , అధికారులు పూర్తి అవగాహనతో , క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ , ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లాలో జనాభా గణన--2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా , మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ , ప్రధాన జనాభా గణన అధికారి ఆదివారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , లతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నిబంధన ప్రకారం క్షేత్ర స్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణనచేయాలన్నారు.జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసర మైన విధానాలు,మార్గ దర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని , మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు , రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. జనన గణన 1872 లో మొదటి పాపులేషన్ సెన్సస్ చేయడం జరిగిందని అప్పుడు జరిగిన సెన్సెస్ గురించి ఆన్లైన్ వెబ్ లోకి వెళ్లి చూసి అవగాహన చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నిబంధనలను ఎలా పాటిస్తారో సెన్సెస్ 2027 కూడా అదే నిబద్ధతో నిబంధనల ప్రకారం అధికారులు పని చేయాలన్నారు. సెన్సెస్ ఆపరేషన్ రెండు విడతలుగా ఉంటుందని దాంట్లో ముఖ్య పాత్ర చార్జ్ అధికారులదేనని అన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించ నున్నారని , మొబైల్ యాప్‌లు , వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా సెన్సస్ డిజిటల్ గా మారి పోయిందని క్రియేషన్స్ చేసుకోవడం చాలా సులభ కరంగా ఉంటుందని , ఎవరి మొబైల్ ఫోన్లో వారే సొంతంగా అప్లికేషన్లు డౌన్లోడ్ చేసుకొని సర్వే చేయవచ్చని అన్నారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్ట చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా , గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు , ఇంటి పరిస్థితి , కుటుంబ యజమాని వివరాలు , తాగునీటి సౌకర్యం , మురుగు నీటి పారుదల వ్యవస్థ , మరుగుదొడ్ల లభ్యత , వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో , టెలివిజన్ , స్మార్ట్‌ఫోన్ , కంప్యూటర్ , సైకిల్ , కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు. మూడు రోజులలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని , ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ ఆర్డీవోలు కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి మరియు జిల్లా సెన్సెస్ అధికారి వెంకటరమణ , మున్సిపల్ కమీషనర్ లు , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిడిఓలు,తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

- పోచారం తండా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం.





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్15** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కోల సీతా బాయి,వార్డ్ మెంబర్స్ మరియు పలువురు గ్రామస్థులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భం గా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు..పోచారం తండా అభివృద్ధి కోసం రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలు వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు..గ్రామంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు..అలాగే గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, తండాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి చింతూరు హెల్పింగ్ హ్యాండ్స్ బాసటఅగ్నిప్రమాద బాధితులకు మానవత్వంతో సాయం వెంకన్నగూడెం అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి 15:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలోని వెంకన్నగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదంలో ఓ కుటుంబం తమ సర్వస్వాన్ని కోల్పోయింది. విషయం తెలుసుకున్న చింతూరు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తక్షణమే స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ వారికి అవసరమైన వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు మరియు కూరగాయలను అందజేశారు. కష్టకాలంలో తమను ఆదుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రాజు,రియాజ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా ఎప్పుడు...?



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మార్చి 15:** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ రైతులను కలిసి సంతకాలు సేకరించటం జరిగింది గత శాసనసభ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయటం కొరకు మరియు రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించుటకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా పంటల భీమా పథకం అమలు చేయాలనీ మరియు రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలనీ పాగర్తి సుధాకర్ ప్రభుత్వని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో రైతులను సమీకరిచి సంతకాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వం కి పంపటం జరుగుతుంది అని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్ట సత్యనారాయణ, బీజేపీ మండల నాయకులు పిట్టల సూరిబాబు, తంగేళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, జేల్లా సురేష్, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు

# 99 రోజుల ప్రణాళికలో భాగంగా 9వ రోజు కార్మికులకు శాలవతో ఘన సన్మానం...

- సర్పంచ్ అస్పాత్ వార్ అనిల్ కుమార్..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 15:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గీ లో గల గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా 9వ రోజు గ్రామంలో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు ఘనంగా శాలువతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ ఆస్పత్వార్ పాల్గొని కార్మికులను సత్కరించారు. గ్రామ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. అలాగే ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించారు. ఆశ వర్కర్లతో పంచాయతీ కార్మికులకు బీపీ షుగర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... మీరు ప్రజల కోసం చేస్తున్న ష సేవ యొక్క దేవునితో సమానమని సర్పంచ్ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు..ఉపసర్పంచ్ పాహిం ఖాన్, ఇక్యత యూత్ ప్రెసిడెంట్ రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, అలాగే గ్రామ యువకులు శుభం, మధు, సాయిబాబా, రాజేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ముస్లిం సోదర సోదరి మణులకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ....

- అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 15:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం రోజు ముస్లిం సోదరులకు రంజన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి , సౌభ్రాతృత్వం , సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. పేద కుటుంబాలకు ఉపవాస దినాల్లో ఉపయోగ పడే విధంగా ప్రభుత్వం మరియు నాయకులు ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి వర్గం ప్రజలు సంతోషంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఉపవాసాలు విజయవంతంగా పూర్తి చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# కామ్రేడ్ పుసులూరి బుచ్చయ్య త్యాగం చిరస్మరణీయం



**తిరుమలాయపాలెం,ప్రజావాణి,మార్చి 15:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుసులూరి బుచ్చయ్య త్యాగం ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య అన్నారు. ఆదివారం తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామంలో బుచ్చయ్య 15వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల దోపిడీ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన గొప్ప పోరాటమని తెలిపారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగించడం ప్రజల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమానికి పుసులూరి పుల్లయ్య అధ్యక్షత వహించగా పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.మాజీ సర్పంచ్ పుసులూరి నరేందర్,పుసులూరి పుల్లయ్య, బందెల వెంకయ్య, రేపాకుల శివలింగం, నాగేశ్వరరావు, హనుమంతరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ...

● అందజేసిన మాజీ ఎంపిటిసి ఇమ్రాన్ ఖాన్.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చి 15:**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కామరెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపిటిసి ఇమ్రాన్ ఖాన్ ఆదివారం రోజు ముస్లిం సోదరులకు రంజన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి , సౌభ్రాతృత్వం , సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. పేద కుటుంబాలకు ఉపవాస దినాల్లో ఉపయోగ పడే విధంగా ప్రభుత్వం మరియు నాయకులు ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి వర్గం ప్రజలు సంతోషంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఉపవాసాలు విజయవంతంగా పూర్తి చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# పలాస రైల్వే గ్రౌండ్ లో ప్రీమియర్ క్రికెట్ లీగ్ మ్యాచ్ లు ప్రారంభం ..



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస రైల్వే గ్రౌండ్ నందు త్వరలో అండర్13 ఇయర్స్ అంతర్ రాష్ట్ర(ఆంధ్రా, ఒరిస్సా) క్రికెట్ లీగ్ మ్యాచ్ లు ప్రారంభం కానున్న సందర్భంగా లోగో విడుదలచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీఎన్జీవో మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో.. ఎంపికకులేదా ప్రదర్శనకు ఇలాంటి వేదికలు అవసరమని తెలియజేశారు.ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలు..క్రికెట్ కు మంచి ప్రోత్సాహం ఉంది. ఈ కార్యక్రమం లో కోచ్ రాపాక జగదీష్, బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు మూల మల్లికార్జున్, ఉపాధ్యాయులు గురునాథ్, తంగుడు గోపాలరావు, భాస్కర్ రావు ,బి.కిషోర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సేవలందిస్తున్న సిబ్బందికి ఘన సన్మానం

● ముల్కనూర్ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోనీ ముల్కనూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది మారెళ్ళ రాజేష్, దొబ్బల మొండయ్య, కత్తెరమల్ల అశోక్, దొబ్బల స్వరూపలను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, గ్రామ ప్రగతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు వంగల రాము, ఎండి అబ్దుల్ రజాక్, గట్టురేణుక, పంది పెల్లి కీర్తన, పంచాయతీ కార్యదర్శి స్వప్న, షాహిద, ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీ ఏర్పాట్లు: ఎంఈఓ హేమలత



**తవణంపల్లి మార్చి 15 ప్రజావాణి :** రాష్ట్రవ్యాప్తంగా జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తవణంపల్లి మండల విద్యాశాఖ అధికారి హేమలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ తవణంపల్లి మండలంలో మొత్తం రెండు కేంద్రాలలో 332 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మండలంలోని అరగొండ పరీక్ష కేంద్రంలో 184 మంది విద్యార్థులు, తవణంపల్లి పరీక్ష కేంద్రంలో 148 మంది విద్యార్థులు, పరీక్ష రాస్తున్నట్లు ఆమె వివరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకోవాలని, పదవ తరగతి పరీక్షలు ఈనెల 14వ తేదీతో ప్రారంభమై ఏప్రిల్ 13వ తేదీ వరకు నిర్వహించబడతాయని, మండల విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇద్దరూ చీఫ్ సూపరింటీండెంట్, ఇద్దరూ డిపార్ట్మెంటల్ అధికారుల తో పాటు ప్రతిష్టమైన పోలీసు భద్రత కల్పిస్తున్నట్టు ఆమె వివరించారు.

# ముదిగొండలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నామ జన్మదిన వేడుకలు



**ముదిగొండ మార్చి 15 ప్రజావాణి:** మాజీ పార్లమెంటు సభ్యులు లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ముదిగొండ వెంకటాపురంలో బిఆర్ఎస్ పార్టీ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చరవాణిలో ఆయనతో మాట్లాడి నేరుగా శుభాకాంక్షలు మండల కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్ సీనియర్ నాయకులు బంకా మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మారావు ,మాజీ సర్పంచ్ కోటి అనంతరాములు ,మాజీ సర్పంచ్ పాము శివరాజు ,బాబు నాయకులు ధనియాకుల వీరస్వామి, కోడె బాబు, వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ కొత్తపల్లి నాగార్జున, షేక్ లాల్ సాహెబ్ ,కోటేష్ యాదవ్ ,బత్తుల బాలయ్య కొమ్మూరి రమేష్ ,గోపిరెడ్డి ,సంజీవరెడ్డి ,వడ్డెల్లి కిరణ్ మోర్తాళ సంజీవరెడ్డి, తోటమల్ల గురుమూర్తి బిఆర్ఎస్ వెంకటాపురం వార్డు సభ్యులు బంక విజయ్ కటారి రేణుక , బంక కిరణ్, జాను, కందుల వెంకటేశ్వర్లు ,రామయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు

# పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశలు...

● పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 15:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు అందజేసి పొట్టేలను బహుమతిగా ఇచ్చి ఆశీర్వదించారు. కొత్త ఇంటిలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభి నందించారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.తదుపరి వాసాలమర్రి గ్రామంలో జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి పట్టు వస్త్రాలు అందజేయడం జరిగింది. మాదాపూర్ , రుస్తాపూర్ , పల్లె పహాడ్ గ్రామంలో కూడా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధి దారులను అభినందించారు. లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు అందజేయగా వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ పేదలకు స్వంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తమ్మిరెడ్డి పల్లి కృష్ణమూర్తికి ఘన నివాళులు





**మన ప్రజావాణి పుంగనూరు మర్చి 15:**అన్నమయ్య జిల్లా, పుంగనూరు నియోజకవర్గంలో బీసీ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు తమ్మిరెడ్డి పల్లి కృష్ణమూర్తికి బీసీ సంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం బీసీ సంఘం నాయకులు ధనుంజయ్, రిటైర్డ్ డీఎస్పీ సుకుమార్ బాబు, గంపల గంగరాజు ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణమూర్తి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బీసీ సంక్షేమం కోసం న్యాయపోరాటం చేసిన ప్రజా నాయకుడని కొనియాడారు. మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలు నాయకులుగా ఎదగాలని ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.బోయకొండ చైర్మన్గా బోయకులస్థులకు గంపల గంగరాజును నియమించాలని డిమాండ్ చేస్తూ బోయకొండ వరకు చేపట్టిన పాదయాత్రలో కృష్ణమూర్తి కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో గంగరాజును బోయకొండ చైర్మన్గా నియమించాలని, అలాగే బీసీ భవనం నిర్మాణం చేపట్టి కృష్ణమూర్తి ఆశయాలను నెరవేర్చాలని కోరారు.బీసీల ఐక్యత అత్యంత ముఖ్యమని, కృష్ణమూర్తి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ముప్పై సంవత్సరాలుగా కృష్ణమూర్తి తన కుటుంబం కోసం ప్రభుత్వ లబ్ధులు పొందలేదని, వారి కుటుంబాన్ని బీసీ సంఘాలు ఆదుకోవాలని కోరారు.ఈ సంతాప కార్యక్రమంలో మదనపల్లి బీసీ సంఘం నాయకులు, బెస్త సంఘం నాయకులు రమణ, బంగారు నారాయణ స్వామి, ధనుంజయ్, అద్దాల నాగరాజా (న్యాయవాది), శ్రీనివాసులు, జనార్ధన్, లక్ష్మయ్య, సీపీఐ వెంకటరమణ రెడ్డి, దొరసామి, రాజశేఖర్, గడిదేశీ వెంకటరమణ, వి.కె. వెంకటరామయ్య, ఉగ్రండం శివప్రకాశ్, గండికోట శ్రీనివాసులు, సజ్జద్, చాంద్ బాషా, అల్తాఫ్ బాషా, సతీష్ కుమార్ రాజు, బెస్త సంఘం నాయకుడు నగరి సుబ్రహ్మణ్యం బాబు, ఎస్సీఎస్టీ నాయకులు విజయ్ ప్రతాప్, జె.వి. నాగరాజ, రవి గుప్తా, ప్రతిమ, చెట్టెమ్మతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రుద్ర హాస్పిటల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 15:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో నూతన హంగులతో సరికొత్త పరికరాలతో ఏర్పాటు చేసిన రుద్ర హాస్పిటల్‌ను ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించి , ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను , సదు పాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న చిన్న వ్యాధులకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని , ఇప్పుడు తుర్కపల్లి పట్టణంలోనే ఆధునిక వైద్య సదు పాయాలతో హాస్పిటల్ ఏర్పాటు కావడం ఆనంద దాయకమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతగా ఉందని , రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి పలు చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. పేద , మధ్య తరగతి ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం మండల తెలుగుదేశం పార్టీ కీలక సమావేశం పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి 15:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరం: స్థానిక పార్టీ ఆఫీస్ లో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సమావేశం ఈరోజు మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు అధ్యక్షతన ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు:కమిటీ విస్తరణలి: మండలానికి త్వరలోనే పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు.డిజిటల్ సాధనాల వినియోగంలి: పార్టీ కార్యకర్తలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, మై టీడీపీ యాప్ స్టేట్ టు బూత్ మరియు లీడర్ స్ యాప్‌లను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకుని విరివిగా ఉపయోగించాలని సూచించారు.అన్నదాత సుఖీభవ కార్యక్రమంలి:ఈ నెల 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలందరూ డోర్-టూ-డోర్ ప్రచారంలో పాల్గొనాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలని తీర్మానించారు. రాజకీయ పరిణామాలు: గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవీకాలం ఏప్రిల్ 02తో ముగియనున్న నేపథ్యంలో, మండలంలో మారబోయే రాజకీయ పరిస్థితులు మరియు భవిష్యత్ వ్యూహాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.గ్రామ స్థాయి లో కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుకుగా తీసుకెళ్లడమే మన లక్ష్యం. యడవల్లి భాస్కర్ రావు, మండల అధ్యక్షుడు.పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ సమావేశంలో కింది నాయకులు పాల్గొని తమ సూచనలను అందించారు:చెలిని ఉమమహేష్ రావు ఉపాధ్యక్షులు పొడియం అప్పారావు ప్రధాన కార్యదర్శి మడకం చిన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతం రమేష్ ఆర్గనైజింగ్సెక్రటరీ సోమక సత్యనారాయణ మండల ట్రెజరర్ పైదా రాజయ్య కార్యదర్శి బట్టు భాస్కర్ రావు కార్యదర్శి నాచుపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శి పారి సోమయ్య కార్యదర్శిమోసం రాము క్లస్టర్ ఇంచార్జి, కూనవరం మండలం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఒకే కుటుంబంలో ముగ్గురు చార్టడ్ అకౌంటెంట్.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి మార్చ్ 15:**మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లారా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్ ఇద్దరు కొడుకులు, కోడలు చార్టడ్ అకౌంటెంట్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ ఆదివారం తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా పెద్ద కుమారుడు రమేష్ భార్య ప్రియా కూడా చార్టడ్ అకౌంటెంట్ పనిచేస్తున్నారు. దీంతో ఆ గ్రామస్థులు కూడా వారిని అభినందిస్తున్నారు. ఒకే కుటుంబంలో ఒకే రకమైన వృత్తిని ముగ్గురు ఎంచుకోవడం, వృత్తిపరంగా చార్టడ్ అకౌంటెంట్స్ గా స్థిరపడడం మండలానికి గర్వకారణమని పలువురు వారం అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు.

# కూతురు కుమారుడి పై తల్లి కత్తితో దాడి...

- ఆపై తల్లి ఆత్మహత్య ప్రయత్నం.
- కూతురు కృతిక రెడ్డి 14 మృతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 15:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున దారుణ ఘటన చోటు చేసుకుంది. మానసిక సమస్యల నేపథ్యంలో ఓ వివాహిత తన కూతురిని గొంతు కోసి హత్య చేయగా , కొడుకును కూడా హత్య చేయడానికి యత్నించిన ఘటన కలకలం రేపింది. భువనగిరి రూరల్ పోలీసులు , స్థానికుల సమాచారం ప్రకారం బీబీనగర్ మండలం జైనెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బేజంకి నరేందర్ రెడ్డి భార్య బేజంకి నీలిమ (40) శని వారం సాయంత్రం జైనెపల్లి నుంచి తుక్కాపురం గ్రామంలోని తన అమ్మవారి ఇంటికి రావడం జరిగింది. ఆదివారం ఉదయం తెల్ల వారుజామున నీలిమ తన కుమార్తె బేజంకి కృతిక రెడ్డి (14) , ఎనిమిదో తరగతి చదువుతున్న బాలిక గొంతు కోసి హత్య చేసింది.. అనంతరం తన కుమారుడు అక్షిత్ రెడ్డి (11) ఆరో తరగతి విద్యార్థి గొంతు కోయడానికి కూడా ప్రయత్నించగా బాలుడు తప్పించుకుని కేకలు వేయడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. గ్రామస్తులు చేరుకునేలోపే నీలిమ ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు చుట్టుపక్కల వాళ్ళు తీవ్రంగా గాయపడిన బాలుడు అంశత్ రెడ్డిని ,ఉరి వేసుకొవ డానికి ప్రయత్నించిన తల్లి నీలిమను వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న భువనగిరి రూరల్ ఎస్ఐ మిర్యాల అనిల్ ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నీలిమ మతి స్థిమితం కోల్పోయి అప్పుడప్పుడు మతి స్థిమితం లేని వ్యక్తిగా వ్యవహరిస్తుందని అదే క్రమంలో ఇద్దరు బిడ్డల్ని చంపే ప్రయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగ కూతురు కృతిక రెడ్డి అక్కడిక్కడే మరణించగా కుమారుడు అక్షిత్ రెడ్డి , తల్లి నీలిమ హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

# అన్నమయ్య జిల్లా పుంగనూరులో విషాదం

- ద్విచక్ర వాహనం నుండి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ పీల్చి ఒకే ఇంటిలో నలుగురు మృతి





**మన ప్రజావాణి పుంగనూరు మర్చి 15:**అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని త్యాగరాజు వీధిలో ద్విచక్ర వాహనం నుండి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ వాయువు పీల్చి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందినట్లు సమాచారం.వివరాల ప్రకారం, త్యాగరాజు వీధిలో నివసిస్తున్న ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని బోర్ చేయించాడు. వాహనాన్ని రాత్రంతా స్టార్టింగ్‌లో ఉంచాలని మెకానిక్ సూచించడంతో, ఆ వ్యక్తి బండిని స్టార్టింగ్‌లో ఉంచి ఇంటి గడివేశాడు. రాత్రి సమయంలో వాహనం నుండి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ వాయువు ఇంటిలోకి వ్యాపించింది.దీంతో ఆ వాయువును పీల్చిన ఇంటిలో ఉన్న నలుగురు ఊపిరాడక మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నట్లు సమాచారం. ఉదయం వరకు ఇంటి తలుపులు తెరచకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ ఘటనతో త్యాగరాజు వీధిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# వై యస్ ఆర్ సి పి రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శిగా రుక్మిణమ్మ చౌడేపల్లిలో ఘన సన్మానం





**మన ప్రజావాణి చౌడేపల్లి మర్చి 15:**అన్నమయ్య జిల్లాలోని చౌడేపల్లి మండలానికి చెందిన నాయకురాలు రుక్మిణమ్మను వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించడంతో మండలంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చౌడేపల్లి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు రుక్మిణమ్మ స్వగృహంలో ఆమెను ఘనంగా సన్మానించారు.పుష్పగుచల్లు, పూలదండల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువత కలిసి రుక్మిణమ్మకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పదవికి ఎంపిక కావడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె నాయకత్వంలో మహిళా సమస్యల పరిష్కారానికి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రుక్మిణమ్మ మాట్లాడుతూ, తనను రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శిగా నియమించి గౌరవించిన పార్టీ అధినేత వై . యస్ . జగన్ మోహన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పి . వి . మిథున్ రెడ్డి కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళలకు ఎదురయ్యే సమస్యలపై నిరంతరం పోరాడతానని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. మహిళల సాధికారత కోసం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండలానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రుక్మిణమ్మకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం చౌడేపల్లి మండలంలో ఉత్సాహభరితంగా జరిగింది.

# హెచ్‌సీఏ సెక్రటరీ మన్నె జీవన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



**దేవరకద్ర:** హైదరాబాద్ క్రికెట్ సంఘం కార్యదర్శిగా ఎన్నికైన మన్నె జీవన్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. క్రికెట్ అభివృద్ధికి, ముఖ్యంగా యువ క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా హైదరాబాద్ క్రికెట్ సంఘం మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేకు మన్నె జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అనారోగ్యంతో చనిపోయిన మంగలి దేవేందర్ కుమారుడు అనిరుద్,వారి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





**ప్రజావాణి మార్చ్ :15 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన మంగలి దేవేందర్ కుమారుడు అయినటువంటి అనిరుద్ వయసు 13 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన అనిరుద్ చిత్రపటానికి నివాల్పులు అర్పించినా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినా టీపీసీసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పంపరి లక్ష్మణ్, జమీల్,కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు,జూలూరి సుధాకర్, సాయిబాబా, రాజశేఖర్, సునీల్ గౌడ్, నర్సుల మహేష్,ఉన్నారు

# నిరుపేద కుటుంబాల శుభకార్యాలకు అండగా నిలుస్తున్న జీకేఆర్ ఫౌండేషన్

- జీఎంఆర్ గారి ఆదేశానుసారం పుస్తె మెట్టెలు అందజేసిన చైర్మన్ కోన రాజశేఖర్
- ఇప్పటికే అనేక వివాహాలకు సహాయం చేసిన సేవా మనసు



**ప్రజావాణి దేవరకద్ర :**సమాజ సేవలో ముందుండే నాయకుడిగా పేరుగాంచిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. అడవి అజిలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి హనుమంతు అనంతమ్మ దంపతుల కుమారుడు రాఘవేందర్ భారతి వివాహ వేడుకకు అవసరమైన పుస్తె మెట్టెలను అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.వివాహ వేడుకకు అవసరమైన పుస్తె మెట్టెల కోసం కుటుంబ సభ్యులు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్‌ను సంప్రదించగా, వారు వెంటనే స్పందించారు. జీఎంఆర్ గారి ఆదేశానుసారం ఎలాంటి ఆలస్యం చేయకుండా పుస్తె మెట్టెలను అందజేసి ఆ కుటుంబానికి పెద్ద సహాయంగా నిలిచారు.పెళ్లి వంటి శుభకార్యాల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడం సమాజంలో ఎంతో గొప్ప విషయం అని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాల్లో ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా పేద కుటుంబాలకు ఎంతో ధైర్యం, ఆత్మవిశ్వాసం కలుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కోన రాజశేఖర్ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకొని స్పందిస్తూ సహాయం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. జీకేఆర్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించారని తెలిపారు. ఇప్పటికే కోన రాజశేఖర్ గతంలో కూడా అనేక నిరుపేద కుటుంబాల వివాహాలకు పుస్తె మెట్టెలు అందజేసి సహాయం చేసిన విషయం స్థానికులు గుర్తు చేశారు. పేద కుటుంబాల పెళ్లిళ్లు సజావుగా జరగాలని భావించి అనేక సందర్భాల్లో ముందుకు వచ్చి సహాయం చేయడం ఆయన సేవా మనసుకు నిదర్శనమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. జీఎంఆర్ మార్గదర్శకత్వంలో సమాజ సేవను ప్రధానంగా తీసుకొని కోన రాజశేఖర్ ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించడం ప్రశంసనీయం అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచి పేద ప్రజలకు మద్దతు అందిస్తాయని వారు తెలిపారు.పెళ్లి శుభకార్యానికి పుస్తె మెట్టెలు అందజేసినందుకు రాఘవేందర్ భారతి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు కోన రాజశేఖర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకున్నారు.జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే విద్య, వైద్యం, వివాహ సహాయం, పేద ప్రజలకు అవసరమైన అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని స్థానికులు తెలిపారు. సమాజ సేవలో ముందుండే నాయకుల వల్ల గ్రామాల్లో అభివృద్ధి మరియు పరస్పర సహకారం పెరుగుతుందని వారు పేర్కొన్నారు.

# మన్యావర్ శ్రీ కాన్షిరాం 92వ జయంతి వేడుకలు

- జైభీమ్ కాలనీ లో ఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో





**జమ్మికుంట మార్చి 15 (ప్రజావాణి) :**జమ్మికుంట మునిసిపల్ పరిధిలోని 16వ వార్డు జైభీమ్ కాలనీ లో ఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో మన్యావర్ శ్రీ కాన్షిరాం 92వ జయంతి సందర్భం గా వార్డు ఎస్సీ కమిటీ అధ్యక్షులు కోశాధికారి అధికార ప్రతినిధి ప్రధాన కార్యదర్సులు రాం.రాజబాబు,బోడికేల రాజు, పుల్లూరి ప్రశాంత్ వీర్ల రాజేష్, తిప్పారపు రాజనర్సింహ లు మహనీయుని ఫోటో కు పూలమాల వేసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి మాట్లాడుతూ అతని జీవిత విశేషాలు బడుగు బలహీన వర్గాలు మైనారిటీ లకు చేసిన సేవలను కొనియాడారు.అలాగే కాన్షిరాం జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ ను కట్ చేసి అత్యంత ఆడంబరంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు సభ్యులు శనిగరపు సంపత్.సముద్రాల సంపత్ పారందుల భద్రయ్య, పోగుల పోచయ్య. సోషల్ మీడియా ఇన్చార్జులు మారేపల్లి సాయి ప్రేమ్ఎనగందుల ఓం ప్రకాష్.దొడ్డె రాజ్ కుమార్ సభ్యులు బోడికేల రాజేష్ నరేందర్ మరపల్లి శివసాయి రెవెల్లి సమ్మయ్య పుల్లూరి సంపత్, మాట్లాచందు ఇతర వార్డు సభ్యులు పిల్లలు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు బయలుదేరిన బీఎస్పీ నాయకులు

- బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి వేడుకలకు బయలుదేరిన జమ్మికుంట బీఎస్పీ నాయకులు





**జమ్మికుంట మార్చి 15(ప్రజావాణి):**బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా ఆదివారం అదిలాబాద్ జోన్ సిరిసిల్లలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు జమ్మికుంట ప్రాంతం నుండి బీఎస్పీ నాయకులు భారీగా బయలుదేరారు.ఈ సందర్భంగా బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగులయ్య మాట్లాడుతూ, మాన్యవర్ కాన్షిరాం తన ఉన్నత ఉద్యోగాన్ని త్యాగం చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అగ్రవర్ణ పేదలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టితో ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న కుమారి మాయావతిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి, ఆమెను నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేయించిన ఘనత కాన్షిరాంకే దక్కుతుందని తెలిపారుబహుజనుల ఐక్యతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని, రాజ్యాంగ పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం బహుజన సమాజం ఒక్కటై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కాన్షిరాం జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు హాజరుకానున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), వీణవంక మండలం దేశాయిపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ లావణ్య లక్ష్మణ్, మామిండ్ల మల్లయ్య, దాసారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలిన బాధితుడికి అండగా నిలిచిన మందడి సరోజ్ రెడ్డి

● ఇంటి నిర్మాణానికి రూ.30,000 ఆర్థిక సాయం



ప్రజావాణి దేవరకద్ర: చిన్నచింతకుంట మండలం చిన్నవడ్డేమాన్ గ్రామానికి చెందిన వడ్డే గట్టన్నకు మానవత్వంతో అండగా నిలిచారు హైకోర్టు అడ్వకేట్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి. ఇటీవల గట్టన్న నివాస గృహం కూలిపోవడంతో ఆయన తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు తెలుసుకున్న సరోజ్ రెడ్డి స్పందించి ఆదివారం బాధితుడు ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణం కోసం రూ.30,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సరోజ్ రెడ్డి సహాయాన్ని అభినందిస్తూ, ఇబ్బందుల్లో ఉన్న వారికి చేయూతనిచ్చే విధంగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాము, చిన్న సాయిలు, సంతోష్ రెడ్డి, మహమూద్, వడ్డే మహేందర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గుండె ఆపరేషన్ నిమిత్తమై రెండు యూనిట్ల రక్తం అందజేత





ప్రజావాణి మర్చి :15కామారెడ్డి జిల్లా ప్రతినిధి :రక్తదానానికి ముందుకు వచ్చిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చంద్రం (43) కు గుండె ఆపరేషన్ నిమిత్తమై నిమ్స్ వైద్యశాల పంజాగుట్ట లో రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు రక్తం కావాలని సంప్రదించడంతో ధర్మారావు పేట గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి సహకారంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు రంగారావు,సామల సుభాష్ రెడ్డి లు మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.సకాలంలో రక్తం దొరకక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం వేసవికాలం కావడంతో తల సేమియ వ్యాధి చిన్నారులు,వివిధ చికిత్స నిమిత్తమై వచ్చేవారికి రక్తం దొరకడం లేదని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదానానికి సహకరించిన సామల సంతోష్ రెడ్డి,రంగారావు,సామల సుభాష్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మందడి సరోజ్ రెడ్డి





ప్రజావాణి దేవరకద్ర :చిన్నచింతకుంట మండలం చిన్నవడ్డేమాన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్ కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హైకోర్టు అడ్వకేట్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేసిన సరోజ్ రెడ్డి, బాలుడు ఆరోగ్యంగా, ఆనందంగా ఎదిగి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కలిసి పుట్టినరోజు వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చలో స్టేషన్ఘన్పూర్.



మంథని. మన ప్రజావాణి.మాన్యశ్రీ కాన్షిరామ్ గారి 92వ జయంతి ఉత్సవాలను జరుపుకోవడానికి ఈరోజు మంథని నుండి బిఎస్పి మంతని నియోజకవర్గం ఇన్చార్జి జనగామ రవితోపాటు బీఎస్పి నాయకులు స్టేషన్ ఘన్పూర్ బయలుదేరారు రవి గారు మాట్లాడుతూ రాజ్యాధికారానికి దూరంగా ఉన్న అట్టడుగు జాతులను రాజ్యాధికారం వైపు నడిపించినప్పుడే కాన్సిరాం గారికి నిజమైన నివాళులర్పించినట్టు అవుతుందని అన్నారు ఆయన భౌతికంగా మన మధ్యన లేకున్నా ఆయన చూపించిన మార్గం మన ముందు ఉన్నదని ఆ మార్గం ద్వారా నడిచినప్పుడు అట్టడుగున్న జాతులకు రాజ్యాధికారం సాధ్యమైతదని అన్నారు ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఉపాధ్యక్షులు ఇనుగురాళ్ల సదానందం మంతని నియోజక వర్గ బివిఎన్ కన్వీనర్ కొమ్ము రాజేష్ నాయకులు నాస్తిక్ రామ్ సంపత్ అజయ్ సతీష్ శంకర్ దుర్గయ్య అనిల్ భూమయ్య రమేష్ శారదలతో పాటు ఇంకా పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణలో మార్పులు

● జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...



ప్రజావాణి మార్చ్:15 కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనాభా గణన 2027 సందర్భంగా అధికారులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ విధానంలో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.రేపటి సోమవారం ప్రజావాణి కి సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్ లోని 25 నెంబర్ గదిలో స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రతి ఆడపిల్ల పెళ్లికి సహాయంమాట నిలబెట్టుకున్న తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ పొనగంటి రాము

● ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటా ప్రతి ఆడపిల్ల పెళ్లికి 10,116 పెళ్లి కానుక

● వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము





జమ్మికుంట మార్చి 15( ప్రజావాణి):కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిల బెట్టుకోవడం ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారుఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజల మధ్య ప్రచారం నిర్వహించినప్పుడు, తాను గెలిస్తే వార్డులోని ప్రతి ఆడపిల్ల వివాహానికి పెళ్లి కానుకగా ?10,116 (పది వేల ఒక వంద పదహారు రూపాయలు) అందజేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. 9వ వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించినందుకు వారికి ఎప్పటికీ కృతజ్ఞుడిగా ఉంటానని అన్నారుప్రజలు నమ్మి ఇచ్చిన ఈ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తూ వార్డు అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా వాటిని అమలు చేయడం ద్వారా ప్రజలకు సేవ చేయడం తన లక్ష్యమని పేర్కొన్నారుఈ నేపథ్యంలో 9వ వార్డులో ఇటీవల నిర్వహించిన కందివర్ష వివాహ కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి రాము ప్రత్యేకంగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వార్డు ప్రజల సమక్షంలో జరిగిన ఈ వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకగా 10,116 నగదు అందజేశారు.వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా సుఖసంతోషాల తో కొనసాగాలని ఆకాంక్షించారు.జీవితంలో పరస్పర అవగాహన ప్రేమ గౌరవంతో ముందుకు సాగితే కుటుంబ జీవితం మరింత సార్థకంగా మారుతుందని అన్నారు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ప్రజలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రతి ఆడపిల్ల పెళ్లికి సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి కుటుంబ కార్య క్రమాల్లో పాల్గొనడం ద్వారా వారితో అనుబంధాన్ని పెంపొం దించుకోవడంమంచి విషయమనిపేర్కొన్నారుఅదేవిధంగా కౌన్సిలర్ పొనగంటి రాము వార్డు అభివృద్ధికి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతు న్నారని స్థానికులు తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి కోసం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సమస్యలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారుప్రజలకు అందుబాటు లో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడం,అవసరమైన సహాయం చేయడం ద్వారా మంచి ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందుతున్నారని పలువు రు అభిప్రాయం వ్యక్తం చేశారు. సామా జిక కార్యక్రమాలకు కూడా ఎల్లప్పుడూ ముందుండి సహాయం అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తుందని అన్నారుఈ సందర్భంగా కౌన్సిలర్ పొనగంటి రాము మాట్లాడుతూ వార్డు ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని తెలిపారు ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేస్తే వాటిని పరిష్క రించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు. వార్డు ప్రజల సంక్షేమం తనకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా వార్డు ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడా నికి కృషి చేస్తానని తెలిపారు ప్రతి కుటుంబం సంతోషంగా ఉండే లా ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని అన్నారుఈ కార్య క్రమంలో వార్డు పెద్దలు,స్థానిక నాయకులు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు, యువకులు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారువివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది

# శివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విలాసాగర్ గ్రామస్తులు

● విలాసాగర్ గ్రామ అర్చకులు సముద్రాల కిషోరాచార్య హర్ష శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు







జమ్మికుంట మార్చి 15 (ప్రజావాణి):జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. విలాసాగర్ గ్రామ అర్చకులు సముద్రాల కిషోరాచార్య హర్ష శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. నూతన నిర్మాణ ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పారపు బాబురావు గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ లు మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైనటువంటి నూతన శివాలయ నిర్మాణానికి నేడు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు స్థలదాత రేగేళ్ల శివశంకర వరప్రసాద్ స్రవంతి దంపతుల తోపాటు దాతల సహకారంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ఎలాంటి ఆటంకం లేకుండా అనుకున్న సమయానికి ఆలయ నిర్మాణ పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేవరకు అందరి సహకారం అందించాలని ఇప్పటికే ఎంతోమంది భక్తులు తమకు తోచిన విధంగా ఆలయ నిర్మాణానికి సహాయ సహకారా లు అందిస్తున్నారని వారు తెలిపారు ఆలయ నిర్మాణం కోసం కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా శ్రమించి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని ఇందుకోసం అందరిని కలుస్తామని వారు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి అందరి సహకారం అవసరమని ఎవరైనా తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు ఆర్థిక చేయూతను అందించాలని దీనికోసం కమిటీ ఆధ్వర్యంలో చందా లు జమ చేస్తున్నామని దాతలు ఎవరైనా సరే నేరుగా మమ్మల్ని సంప్రదించి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు ఆలయ నిర్మాణ కమిటీ దాతలు పాల్గొన్నారు.

# పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు

● మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్





రాయికల్:మార్చి 15 (ప్రజావాణి):పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఆదివారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన "వ్యక్తిగత రక్షణ పరికరాలు" భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,రాకేష్,వైద్యులు డాక్టర్ అనిల్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్,రమ,వరలక్ష్మి, మెప్మా సిబ్బంది ,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాపోల్, కాలాపూర్‌లో 1197 ఎకరాల భూ సేకరణ వెంటనే ఆపాలి

● సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య



ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చ్15: పరిగి మండలం రాపోల్,కాలాపూర్ గ్రామాలలో ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో ప్రభుత్వం చేపడుతున్న 1197 ఎకరాల భూ సేకరణను తీవ్రంగా ఖండిస్తూ రైతులతో కలిసి పరిగిలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఎం నాయకులు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమం (సిపిఎం)మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య,బుస్సా చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు.బుగ్గప్ప మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు మరియు మోసపూరిత భూ సేకరణను పరిగి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారు.ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం బీడు భూములను తీసుకోవాల్సిందిపోయి,మూడు పంటలు పండించే పచ్చని పొలాలను సేకరించడం రైతులకు తీవ్ర అన్యాయం అని వారు పేర్కొన్నారు.గతంలో రైతు వ్యతిరేక విధానాలు అవలంబించిన ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి ప్రస్తుత ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని,అయితే అదే విధానాలను ఈ ప్రభుత్వం కొనసాగిస్తే రైతులు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.రాపోల్,కాలాపూర్ గ్రామాలలోని పేద రైతుల 1197 ఎకరాల వ్యవసాయ భూములను రైతులకు సరైన సమాచారం ఇవ్వకుండా,వారి అభిప్రాయం తెలుసుకోకుండా ఏకపక్షంగా సేకరించడం పూర్తిగా అన్యాయమని విమర్శించారు.గతంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచగా,ప్రస్తుతం అదే కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతుల భూములను లాక్కోవడం విచారకరమని అన్నారు.2013 ప్రకారం రైతుల అభిప్రాయం తీసుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం చట్టానికి విరుద్ధమని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి రాపోల్,కాలాపూర్ గ్రామాలలో భూ సేకరణను వెంటనే నిలిపివేయాలని,లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వెంకటేష్, రైతులు బాలకిష్టయ్య, మాణిక్యం,నర్సిములు, జీవరత్నం,చెన్నయ్య, చంద్రయ్య,సునీత, భాగ్యమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేకొండ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

- మహిళలు బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయానికి చేరిక
- ఒగ్గు డోలు వాయిద్యాలు, సాంప్రదాయ కళా ప్రదర్శనలతో సందడి







**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఒగ్గు డోలు వాయిద్యాలు, సాంప్రదాయ కళా ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కళాకారుల ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సాంప్రదాయ పండుగలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించబడతాయని తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చాడ వేణుమాధవ్ రెడ్డి, మాజీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు చాడ రవీందర్ రెడ్డి, కార్యదర్శి మాడ మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చాడ మహిపాల్ రెడ్డి, చాడ వీరారెడ్డి, ఓరుగంటి సమ్మె రెడ్డి, చాడ నారాయణ రెడ్డి, చాడ రాజిరెడ్డి, మల్లారెడ్డి, సంజీవ రెడ్డి, మిరియాల కనక రెడ్డి, కొందం అనిల్ రెడ్డి, చాడ సతీష్ రెడ్డి, చాడ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సేవలందిస్తున్న సిబ్బందికి ఘన సన్మానం.

- సర్పంచ్ కపిల్.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 15** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోనీ సావర్ గావ్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కపిల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిలకు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామాభివృద్ధికి సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, గ్రామ ప్రగతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చవాన్ సుధాకర్, గ్రామ అధ్యక్షులు ఉత్తమ్రావు పటేల్, రాథోడ్ రవి, పంచాయతీ కార్యదర్శి రవి, వార్డు సభ్యులు, ఏఎన్ఎం బుజ్జి ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# జానంపేటలో 24 మందికి కల్యాణ లక్ష్మి -- షాది ముబారక్ చెక్కుల పంపిణీ





**మన ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16 :** పినపాక మండలం జానంపేట హైస్కూల్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు 24 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి -- షాది ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ.24,02,784 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అనంతరం గ్రామంలో సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజర్ కిట్లను పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ అఖిల్, నరసింహారావు, జీపీఓ యువకుమార్, సతీష్, నవీన్, బయ్యారం సర్పంచ్ వాగుబోయిన చంద్రరావు, తోగ్గుడెం సర్పంచ్ వెంకటేష్, జానంపేట సర్పంచ్ పూణెం ఉమామహేశ్వరి, జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్, సర్పంచ్ కోడం రామ్మోహన్, భూపాలపట్నం సర్పంచ్ తోలెం స్వప్న, పాతరెడ్డిపాలెం సగబోయిన నాగ కుమారి, పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, సీతారామపురం కాటబోయిన అనిత, కిష్టారం సర్పంచ్ కారం పాపారావు, మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, కురస ఆనంద్, బండారి సాంబ, ఆరే నవీన్, కంది విజయ్ భరత్ రెడ్డి తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్చరీలో సత్తా చాటిన ఆదివాసి ఆణిముత్యం

- జాతీయ స్థాయికి ఎంపిక
- తాటిగూడెం గ్రామానికి చెందిన కొమరం అశ్విత్ దొర



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 15):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఈనెల 26 నుండి 29 వరకు జరగనున్న జాతీయస్థాయి ఖేలో ఇండియా ట్రైబల్ ఆర్చరీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురు ట్రైబల్ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎంపికలో కరకగూడెం మండలంలోని తాటిగూడెం గ్రామానికి చెందిన కొమరం వెంకటనారాయణ భద్రాచలం ఐటిడిఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ కుమారుడు కొమరం అశ్విత్ దొర ఎంపిక కావడం గర్వకారణం. ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన ఆర్చరీ పోటీల్లో అశ్విత్ దొర తెలంగాణ రాష్ట్ర ప్రాతినిధ్యం వహిస్తూ, అత్యంత ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయికి పోటీలకు అశ్విత్ దొర ఎంపికైనందుకు తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఆర్చరీ అసోసియేషన్ వారు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఈ నెలలో జరిగే జాతీయస్థాయి ఆర్చరీ పోటీలలో రాణించి మన ప్రాంతానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# శ్రీ కంఠమ మహేశ్వర యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక





**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజావాణి)** పాత మగ్దుంపురం గ్రామంలో శ్రీ కంఠమ మహేశ్వర యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కింది వారిని వివిధ పదవులకు ఎంపిక చేశారు. అధ్యక్షులుగా దిలీప్ బండారి, ఉపాధ్యక్షులుగా మంచిక ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ననుమాస అజయ్, కోశాధికారిగా ననుమాస రాజేంద్రప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దొనికల హరీష్, సెక్రటరీగా ననుమాస పవన్ కల్యాణ్, ప్రచార కార్యదర్శిగా మంచిక సాయికుమార్, జాయింట్ సెక్రటరీలుగా మంచిక మణిదీప్, నాగపురి రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంచిక కర్ణాకర్, ననుమాస వినీత్, దొనికెల భార్గవ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా ననుమాస వీరభాస్కర్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా ననుమాస నర్సయ్య, బండారి సత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు కమిటీ మెంబర్లుగా పలువురు సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, సభ్యులు, యువత పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మణుగూరులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఎల్.ఓ.సి పంపిణీ



**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16:** మణుగూరు: మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు బొంబాయి కాలనీకి చెందిన కంచె శ్రీనివాస్కు రూ.2 లక్షల విలువైన ఎల్.ఓ.సి ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారుడు అవసరమైన వైద్య చికిత్స పొందేందుకు ప్రభుత్వం తరఫున ఈ ఎల్.ఓ.సి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పాతూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అల్లీపూర్ లో వారసంత ప్రారంభం





**రాయికల్:మార్చి15 (ప్రజావాణి) :** రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి-వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగం, వినయ్ కుమార్, ఎంపీవో సుష్మా, వార్డు సభ్యులు, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, కారోబార్ రాజేందర్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులుతో కలిసి నూతన వారసంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వారసంతను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని, ప్రతి ఆదివారం జెండా నుండి హనుమాన్ దేవాలయం వరకు గల ప్రధాన రహదారిపై సంత జరుగుతుందన్నారు. సమీప గ్రామాల రైతులు పండించే కూరగాయలను నేరుగా సంతలో విక్రయించాలన్నారు. మండల, గ్రామీణ ప్రాంత రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా ఈ వారసంత ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వారసంతను తదితరులు పాల్గొన్నారు.

# పద్మాపురంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం






**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16:** కరకగూడెం మండలం పద్మాపురం గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మాజీ సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి, తిరుపతయ్య, మండల నాయకులు ఎర్ర సురేష్, పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్, ఉపసర్పంచ్ పఠాన్ యాకూబ్, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పలాస సెగ్మెంట్ లో ప్రజా సమస్యలు పై సర్కారు కు బహిరంగ లేఖ రాసిన దువ్వాడ శ్రీధర్ బాబా

- పలాస జిల్లాగా ప్రకటించి తప్పించారు.
- మద్యము సిండికేట్ దోపిడీ ఆపండి ..
- నువ్వుల రేవు కేవీటీలు కు ఓబీసీ జాబితాలో చేర్చాలి
- పలాస జిల్లా కేంద్రం ఉద్యమ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ బాబా

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లో దశాబ్దాలుగా పలాస ఉద్దానము ప్రజలు అన్ని అన్ని విధాలుగా వెనుకబడి ఉన్న వారికి మేలు చేసేందుకు వీలుగా వెనుక బడిన పలాస ను జిల్లా కేంద్రంగా చేసినట్టుగా చేసి ఆఖరి క్షణము లో తప్పించారని పలాస జిల్లా కేంద్రం కోసము పోరాడుతున్న ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ బాబా పాలకులకు బహిరంగంగా లేఖ రాసారు. అలేఖను ప్రజావాణి ప్రతినిధి కి పంపించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నువ్వుల రేవుకు చెందిన ఇంజనీరు విద్యార్థి మువ్వల నగేష్ అనుమాన స్పద మృతి పై న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. అలాగే పలాస నియోజక వర్గంలో మద్యము సిండికేట్ దోపిడీ ను అరికట్టాలని డిమాండ్ చేశారు. మద్యము ఎమ్మార్పీ ధర కంటే అధికంగా మద్యము అమ్మకాలు చేస్తున్నారని గుర్తు చేశారు.. అలాగే మున్సిపాలిటీలో అక్రమ అధిక పన్నులు వసూలు పై మండి పడ్డారు. అలాగే ప్రభుత్వ భూ ఆక్రమణలకు జరగకుండా అధికారులు జోక్యం చేసుకొని న్యాయము చేయాలని కోరారు .. ఇక్కడ సమస్యలు పరిష్కారం కోసం మరో ఉద్యమము తప్పదని దువ్వాడ శ్రీధర్ బాబా వ్యాఖ్యానించారు..




# పాత ముగ్దాంపురం గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

- గ్రామాభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడిన సర్పంచ్.



**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజావాణి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా, పాత ముగ్దాంపురం గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదివారం ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ ననుమాస కర్ణాకర్ మరియు ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. రాబోయే రోజుల్లో అందరి సహకారంతో పాత ముగ్దాంపురాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సిబ్బంది చూపుతున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్టూరి లక్ష్మణ చారి, జన్ను రమేష్, మదాసి అనిత రమేష్, పఠాన్ హసీనా యాకుబ్ పాల్గొన్నారు. అలాగే గ్రామ కారోబార్ కలవచర్ల సాంబయ్య, నాంపెల్లి కుమార్, నాంపెల్లి ఐలుమల్లు, మేకల రాజు, వానసేవక్ మదాసి సువర్ణ, మిషన్ భగీరథ ఆపరేటర్ గంగిడి మధసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావు పల్లి లో కాన్షీరామ్ గారి 92వ జయంతి వేడుకలు.



**వెంకట్రావుపల్లి. మన ప్రజావాణి.** ఈరోజు 15వ డివిజన్ వెంకట్రావు పల్లి గ్రామంలో మహనీయులు కాన్సీరామ్ గారి 92వ జయంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అంబేద్కర్ సంఘం నాయకులు బూడిద సమ్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేసిన వారిలో కాన్సీరామ్ గారు ముఖ్యుడు అని అన్నారు బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు ఈ కార్యక్రమంలో సురేష్ కిష్టయ్య రమేష్ ఓదెలు లక్ష్మయ్య కనకరాజు చంద్రయ్య లు పాల్గొన్నారుద

## రిసెప్షన్ వేడుకలో నవదంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజావాణి)** :చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీను గౌడ్ - సులోచన దంపతుల కుమారుడు కార్తిక్ గౌడ్ - సాయి రచనల వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను పూలమాలలతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కంది కృష్ణ చైతన్య రెడ్డి, కౌన్సిలర్ స్వరూప ఓదెలు, యువజన కాంగ్రెస్ నాయకులు బండి హరీష్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తుంపర్ల సేద్యం పరికరాలు, కూరగాయల విత్తనాల పంపిణీ..

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా, పరిగి, మార్చ్15:** పరిగి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన మరియు పట్టు పారిశ్రామిక రైతులకి తుంపర్ల సేద్యం పరికరాలు(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్)కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రైతులకు పరికరాలు,విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ. రైతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత, రాయితీ పద్ధతిలో పరికరాలు మరియు విత్తనాలు అందించడం ద్వారా పంట ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు,అధికారులు,స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణపురం గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులకు సన్మానం



**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16:** అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం సందర్భంగా పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకుని వారి ఆరోగ్య బీమా, ప్రమాద బీమా ఇన్సూరెన్స్‌లను పోస్టాఫీస్‌లో రెన్యువల్ చేయించారు. అలాగే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైతే ముందస్తుగా ఆసుపత్రుల్లో చెకప్ చేయించుకోవాలని వారికి సూచించారు. పనివేళల్లో తప్పనిసరిగా గ్లౌజులు, బూట్లు ధరించాలని, వేసవి కాలం నేపథ్యంలో తమ వెంట మంచినీటి బాటిల్ తీసుకెళ్లాలని తెలిపారు. పనివేళలు ముగిసిన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవడంతో పాటు శానిటైజేషన్ చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం సబ్బులు, హ్యాండ్‌వాష్ లిక్విడ్, కొబ్బరి నూనె వంటి వస్తువులను కూడా అందజేశారు. అదేవిధంగా పంచాయతీ కార్మికులకు సర్పంచ్ కొత్త బట్టలు అందజేశారు. గత పది రోజులుగా పారిశుధ్య కార్మికులు సమయానికి విధులకు హాజరై గ్రామంలో పరిశుభ్రత పనులను సక్రమంగా నిర్వహించినందుకు వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకావత్ రామారావు మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ నరసయ్య, వార్డ్ సభ్యులు లకావత్ రాజశేఖర్, ధరావత్ శారద, బాదావత్ కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసగిరిలో శ్రీవారి కళ్యాణమహోత్సవం

- అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం
- శ్రీనివాస కళ్యాణ మహోత్సవం పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు.









**పాల్వంచ/మన ప్రజావాణి (మార్చి 15):** పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసగిరి కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ఇద్దరూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో వైభవంగా నిర్వహించబడింది. తదనంతరం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో మంత్రులు ఇద్దరూ భక్తులతో కలిసి కార్యక్రమాన్ని భక్తి పరవశంతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు, ఆశీర్వాదాలను మంత్రివర్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసగిరి గుట్ట ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రకృతి వనంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని అటవీశాఖ సహకారంతో అభివృద్ధి చేసి గొప్ప ఈకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అక్కల్ చెడలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- ఎమ్మెల్యే దొంతి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు.
- సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి.





**చెన్నారావుపేట మార్చి 15 (ప్రజావాణి)** మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో హోరియా నాయక్ తండాలో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జిలు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామానికి నిధులు మంజూరయ్యాయని, రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి వాడలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, వార్డు సభ్యురాలు ఇస్లావత్ స్వరూప, గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక రామక్క, నాయకులు బాధవత్ పెద్ద వీరు, చందర్, తేజవత్ శివ, బాధవత్ బాలు, భూక్య రాజేందర్, భద్రు, రవి, సేవియా, చంద్రు, ఛత్రు, గణేష్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ...

- ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు.
- ఘనంగా స్వర్ణగిరిషుని దివ్య విమాన రథోత్సవం.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి ప్రతినిధి మార్చి 15:** తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం రోజు శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 7 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు గిరి ప్రదక్షణ యొక్క విశిష్టతను భక్తులకు వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి సుమారు 250 మంది భక్తులు పాల్గొని స్వామివారి గోవింద నామాలను స్మరిస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించు కుని దివ్యానుభూతిని పొందారు. సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవానికి ఆలయ ఈవో అమర్నాథ్ కొబ్బరికాయ కొట్టి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగి ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షణ చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచి నీరు , మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే వచ్చేది వేసవికాలం దృశ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లను ఏర్పాటు చేశారు.

## 2027 జనగణన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** దేశంలో దాదాపు 15 ఏళ్ల తర్వాత నిర్వహించనున్న జనగణన--2027 అత్యంత ముఖ్యమైనదని, దీని ఆధారంగానే దేశ అభివృద్ధి ప్రణాళికలు రూపొందుతాయని, అందువల్ల ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనగణన--2027 ప్రక్రియలో భాగంగా మొదటి దశగా హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ సెన్సస్ నిర్వహణకు సంబంధించి జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు మార్చి 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది. ఆదివారం వనపర్తి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మొదలైన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో దాదాపు 15 ఏళ్ళ తర్వాత నిర్వహించ తలపెట్టిన జనగణన-2027 ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. ఈ ప్రక్రియ ఆధారంగా దేశంలో అభివృద్ధి,ప్రణాళికలు, రూపొందించబడతాయని, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని ఖచ్చితంగా గుర్తించి గృహాల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని చెప్పారు. జన గణన కోసం బ్లాక్ లను గుర్తించడం, ఎన్యూమరేటర్ లను అపాయింట్ చేయడం జిల్లా చార్జ్ అధికారుల బాధ్యత అన్నారు. శిక్షణ మాన్యువల్‌ను పూర్తిగా అధ్యయనం చేసి, ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడానికి ముందు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయడం ద్వారా దేశ అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసిన తర్వాతే బ్లాక్ లిస్టింగ్ చేయాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని చెప్పారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిపిఓ హరికృష్ణ, డీఈవో అబ్దుల్ ఘని, డిఐఈఓ అంజయ్య, డి ఎఫ్ ఓ లక్ష్మప్ప, డీఎస్ఓ శ్రీనివాసులు , తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

● కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం



**రాజన్న సిరిసిల్ల//ప్రజావాణి:** ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ హామీలన్నింటినీ గాలికి వదిలేశారని కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. ఆదివారం సిరిసిల్ల తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...2 సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులను ఈ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని అన్నారు.ఆనాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని అభివృద్ధి చేసి కార్మికులకు అండగా నిలిచిన మహానాయకుడు అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీని పూర్తిగా ప్రైవేటీకరణ చేసి కార్మికులను రోడ్డున పడేయాలనే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.అధికారంలో లేనప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆర్టీసీ కార్మికులతో కలిసి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ వడ్లూరి వేణు ఎండి అజ్జు వరుణ్ ప్రశాంత్ సాయి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# నాగేల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్



**రామకృష్ణాపూర్( మన ప్రజావాణి) మార్చి 15:**రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ గణేష్ నగర్ ఏరియా కు చెందిన నాగెల్లి శ్రీనివాస్ ఇటీవల హైదరాబాదులో భార్య వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఆయన సతీమణి సునందలు శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. మృతి చెందిన శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కేసు విషయంలో పోలీస్ ఉన్నత అధికారులతో మాట్లాడి తమ కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్ట గౌడ్, పైసా రాజన్న తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించి గోటితో ఒలిపించిన రెండు క్వింటాల 10 కేజీల తలంబ్రాలు

● ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు ఎల్ ఆర్ కె ప్రసాద్ భక్త రామదాసు





**జమ్మికుంట మార్చి 15 (ప్రజావాణి):**జైశ్రీరామ్ అనగా పాప విమోచన ఏకాదశి పర్వదినాన భద్రాచల సీతారామచంద్రస్వామి దేవాలయం లో శ్రీ రామదాసు భర్త మండలి చెల్పూర్ వారు అత్యంత భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించి గోటితో ఒలిపించిన రెండు క్వింటాల 10 కేజీల తలంబ్రాలను శ్రీ రాముల వారి కళ్యాణంలో వినియోగించుటకు వేద బ్రాహ్మణులచే పూజలు జరిపించి ఆలయ ఈవోకి అందించడం జరిగింది అలాగే భద్రాచలంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు భక్తుల నుండి సేకరించిన సుమారు 14 క్వింటాళ్ల బియ్యాన్ని తానీషా భవనంలో అందించడం జరిగిందిఈవో మాట్లాడుతూ రామదాసు భక్తి మండలి వారు ఈ కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో చేస్తున్నారని ఆనాడు ఆ రామదాసుచూపిన బాటలో నడుస్తూ రామదాసు భక్తి మండలి వారు హిందూ సంప్రదాయాన్ని కాపాడుతున్నారని కొనియాడారు కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అధికారులు రామదాసు భక్త మండలి కోటి కోటి తలంబ్రాలు దీక్ష సభ్యులు సుమారు 400 మంది మహిళ భక్తులు పాల్గొన్నారుఆలయ ఈవో దామోదర్ రావు ఏఈఓ సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు ఎల్ ఆర్ కె ప్రసాద్ భక్త రామదాసు పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు

# మైనార్టీ కుటుంబాలకు రేషన్ కిట్ పంపిణీ

● ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించిన మైనార్టీ నాయకుడు కుతుబుద్దీన్



**దేవరకద్ర:** రంజాన్ పండుగను పురస్కరించుకొని దేవరకద్ర పట్టణంలో మైనార్టీ కుటుంబాలకు రేషన్ కిట్లను పంపిణీ చేశారు. దేవరకద్ర మండలం మైనార్టీ నాయకుడు కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా రేషన్ కిట్లను అందజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందుకు దేవరకద్రకు విచ్చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులతో కూడిన రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కుతుబుద్దీన్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ సౌభ్రాతృత్వం, సేవా భావాన్ని పెంపొందించే పండుగ అని అన్నారు. పండుగ సందర్భంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మైనార్టీ కుటుంబాలకు కొంతైనా సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మైనార్టీ సోదరులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైలెట్ రోహిత్ రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్

**రంగారెడ్డి జిల్లా// చేవెళ్ల మండల్ మొయినాబాద్:** ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ డ్రగ్స్ నెగిటివ్ ,అరెస్టు.మొత్తంగా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్టు నిర్ధారణ.రోహిత్ రెడ్డి ఫాంహౌస్లోనే పార్టీ.. కాల్పుల కలకలం.తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ రావడం సంచలనంగా మారింది. మొయినాబాద్లోని ఆయన ఫాంహౌస్లో శనివారం రాత్రి డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది.ఈ క్రమంలో ఈగల్ టీమ్ సోదాలు నిర్వహించేందుకు వెళింది.ఫాంహౌస్ లోపలికి వెళ్లేందుకు టీం యత్నించగా... వారిని పార్టీలో పాల్గొన్న కొందరు యువకులు అడ్డుకుని హంగామా చేశారు. అనంతరం రివాల్వర్తో నిందితులు గాల్లోకి నాలుగు రౌండ్ల కాల్పులు సైతం జరిపినట్టు తెలిసింది. దీంతో విషయం తెలుసుకున్న ఎస్వోటీ పోలీసులు అక్కడికి కాల్పులు జరిపిన వారితో పాటు పలువు రిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రివాల్వర్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫాంహౌస్లో సోదాలు చేశారు.2 గ్రాముల కొకైన్ లభ్యమైంది. పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా అందులో రోహిత్ రెడ్డితో పాజిటివ్ అని తేలింది. ఐదుగురికి పాజిటివ్ వచ్చినట్టు సమాచారం. పార్టీలో పట్టుబడ్డ వారిలో పైలెట్ రోహిత్ రెడ్డి, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, నమిద్ మిశ్రా (ఢిల్లీకి చెందిన వ్యాపారి), అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి, శ్రవణ్ కుమార్, నివీత్ శర్మ, రితేశ్ రెడ్డి, నల్లపునేని విజయ్ కృష్ణ, మొరగనేని రమేశ్ ఉన్నారు.వీరిని పోలీసులు అరెస్టు చేశారు.గాల్లోకి కాల్పులు జరిపింది ఢిల్లీకి చెందిన వ్యాపారి నమిద్ మిశ్రా అని, అది పైలెట్ సోదరుడికి రితేశ్వరెడ్డికి చెందిన రివాల్వర్ అని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది.డ్రగ్స్ పరీక్షల్లో ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్కు మాత్రం నెగిటివ్ వచ్చింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఫ్యూచర్ సిటీ డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గట్టు మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం

● సంప్రదాయ మల్లన్న పట్నాలు కళ్యాణ మహోత్సవం అగ్నిగుండాలు కార్యక్రమాలు







**జమ్మికుంట మార్చి 15 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లిరాచపల్లి గ్రామాల పరిధిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన సంప్రదాయ మల్లన్న పట్నాలు కళ్యాణ మహోత్సవం అగ్నిగుండాలు కార్యక్రమాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా జరిగే ఈ మహోత్సవాలకు ఈసారి కూడా భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించారుదేవాలయానికి విచ్చేసిన వొడితల ప్రణవ్ బాబుకు మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, ఆలయ ఒగ్గు పూజారులు, గ్రామ పెద్దలు, యువకులు భక్తులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారుపూర్ణకుంభంతో ఆహ్వానించి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించి భక్తి భావంతో పాల్గొన్నారుఅలాగే మల్లన్న పట్నాల కార్యక్రమం ఎంతో వైభవంగా సాగింది. ఒగ్గు పూజారులు సంప్రదాయ వేషధారణలో మల్లన్న స్వామి మహిమలను వివరిస్తూ గానకార్యక్రమాలునిర్వహించారుమల్లన్న చరిత్ర, మహిమలను వివరించే ఒగ్గు కథలు వినిపించడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. తెలంగాణ ప్రాంతంలో మల్లన్న పట్నాలు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉండగా, ఈ ప్రాంతంలో ఈ సంప్రదాయం ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తోందిఈ సందర్భంగా నిర్వహించిన అగ్నిగుండాలు కార్యక్రమం భక్తుల్ని ఆకట్టుకుంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి అగ్నిగుండాల్లో నడుచుకుంటూ స్వామివారిపై తమ భక్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అగ్నిగుండాల కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ప్రశాంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు మల్లన్న పట్నాలు ప్రతీకగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా ప్రజల్లో భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారుగ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని, భక్తులకు అవసరమైన సదుపాయాల కల్పనకుకృషిచేస్తాననితెలిపారుఈ వేడుకలకు భారీగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు అన్నప్రసాదం, కూర్చునే సౌకర్యాలుఏర్పాటుచేశారు కార్యక్రమం సజావుగా సాగేందుకు గ్రామ యువకులు సేవా కార్యక్రమాలలో పాల్గొని సహకరించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కూడా ప్రత్యేకంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, ఆలయ ఒగ్గు పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారుమొత్తం కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.

# కొండ అంజన్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే జీఎంఆర్ జన్మదిన శుభాకాంక్షలు





**దేవరకద్ర :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ అంజన్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం దేవరకద్రలోని వివిధ కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరింత ముందుకు సాగాలని, ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అంజన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# చెన్నారావుపేటలో అంతులేని విషాదం: మృత్యువుతో పోరాడి విజేందర్ కన్నుమూత

■ అతనో నిండు ప్రాణం.. ఆ ఇంటికి కొండంత అండ..

■ కాని విధి ఆడిన వింత నాటకంలో ఆ నిండు ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది.

■ కన్నీరు మున్నీరవుతున్న కుటుంబం.. తండ్రీ ప్రేమకు దూరమైనా చిన్నారులు.





**చెన్నారావుపేట, మార్చి 15 (ప్రజావాణి):**మండల కేంద్రానికి చెందిన జెట్టబోయిన విజేందర్ (40) అకాల మరణం చెన్నారావుపేట గ్రామాన్ని కన్నీటి సాగరంలో ముంచెత్తింది. గత నెల 26న అకస్మాత్తుగా పక్షవాతం బారిన పడిన విజేందర్, సుమారు 20 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆదివారం మార్చి 15న ఓడిపోయారు.విజేందర్ మరణంతో ఆ ఇల్లు ఒక్కసారిగా చీకటయ్యింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన భార్య ఆక్రందనలు మిన్నంటాయి. ఏమీ తెలియని ఇద్దరు కూతుళ్లు.. నాన్న లే నాన్న ఎప్పుడు లేస్తాడు?" అని అమాయకంగా అడుగుతుంటే అక్కడికి వచ్చిన వారి గుండెలు బరువెక్కాయి. తండ్రి ప్రేమకు దూరమై ఆ పసిపిల్లలు బిక్కుబిక్కుమంటూ చూడటం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.విజేందర్ ఇక లేరన్న వార్తను గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆదివారం విజేందర్ పార్థివ దేహాన్ని బైక్ ర్యాలీతో డీజే పాటలతో గ్రామానికి తీసుకువచ్చినప్పుడు ఊరంతా కన్నీరు పెట్టింది. యువకులు, గ్రామస్తులు పాల్గొని తమ ప్రియతమ మిత్రుడికి భార హృదయంతో వీడ్కోలు పలికారు.మంచి మనిషిని కాలం కాటేసింది అంటూ స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు.

# సిరిసిల్లలో శ్రీ మేధా హాస్పిటల్ ఘనంగా ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల జిల్లా //ప్రజావాణి :**సిరిసిల్ల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మేధా హాస్పిటల్ను ఆదివారం రోజు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ హాస్పిటల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు.సిరిసిల్ల పట్టణం పరిసర గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది పలువురు ప్రజలు పాల్గొన్నారు.

సోమవారం, మార్చి 16, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# కాంగ్రెస్ గూటికి చేరిన పోలికే పహాడ్ సర్పంచ్

- పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పోలికేపహాడ్ ఇండిపెండెంట్ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గోపాల్పేట మండలం పోలికేపహాడ్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ బగారయ్య , ఉప సర్పంచ్ జపన్న ,వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 60 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పోలికేపహాడ్ గ్రామ వద్ద ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పోలికేపహాడ్ సర్పంచ్ మాట్లాడుతూ పోలికేపహాడ్ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారయ్య ఉపసర్పంచ్ జంపన్నతో పాటు గోపాల్ పేట మండల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం




**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16:** ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుతారి రమాదేవి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 10వ రోజు పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుతారి రమాదేవి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది అందిస్తున్న సేవలు విశేషమని తెలిపారు. గ్రామ పరిశుభ్రతలో వారు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. పనివేళల్లో తప్పనిసరిగా గ్లౌజులు, బూట్లు ధరించాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో తమ వెంట మంచినీటి బాటిల్ తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే పనివేళలు ముగిసిన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవడంతో పాటు శానిటైజేషన్ చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం సబ్బులు, హ్యాండ్‌వాష్ లిక్విడ్, కొబ్బరి నూనె వంటి వస్తువులను పారిశుధ్య సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్, మాజీ ఎంపీపీ పడగ సమ్మయ్య, సుతారి కృష్ణ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆధార్ మిస్ మ్యాచ్ ఉపాధ్యాయులకు ఫిబ్రవరి నెల జీతాలు చెల్లించండి

TSUTF రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుండమనేని మహేందర్ రావు



**రాజన్న సిరిసిల్ల :** ఆధార్ కి ఐ ఎఫ్ ఎమ్ ఐ ఎస్ ఐ ఎస్ కి మిస్ మ్యాచ్ ఉన్నందున రాష్ట్రంలో 221 మంది మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 30 మందికి ఫిబ్రవరి నెల జీతాలు ఇప్పటివరకు అందలేదు దీని విషయమై ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని కలవడం జరిగింది ఉపాధ్యాయుల జీతాలు విడుదల కాకపోవడంతో నెలనెలా చెల్లించాల్సిన ఈఎంఐ మరియు కుటుంబ పోషణ భారం అవుతున్నందున పెద్ద మనసుతో ఎడిట్ ఆప్షన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించాల్సిందిగా కోరడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ TSUTF రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుండమనేని మహేందర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు అంబటి రమేష్ రాంప్రసాద్ సంతోష్ అనిల్ తదితర బాధిత ఉపాధ్యాయులు పాల్గొన్నరు

# చందనవెల్లి గ్రామంలో అక్రమ ఇసుక దందా

- బి ఆర్ ఎస్ నాయకుల అండ దండలతో అక్రమంగా ఇసుక తరలింపు
- ప్రశ్నిస్తే విలేకరికి బెదిరింపు











**షాబాద// మార్చి 16( ప్రజావాణి ):** షాబాద్ మండల పరిధిలోని చందన్ వెళ్ళి గ్రామంలో విచ్చల విడిగా ఇసుక మాఫియా జరుగుతుంది. గత వారం రోజుల క్రితం షాబాద్ ఎంఆర్ఓ షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ ,తాళ్ళపల్లి,నాగర్ గూడ సరిహద్దులోని డంప్ లను సీజ్ చేసిన ఇసుక మాఫియా మాత్రం తగ్గడం లేదు. ఈ అక్రమదారులు డప్పుటి శ్రీనివాస్, బోనాల ప్రభాకర్,గడిల కుమార్, శివ, మొదలైన వారు ట్రాక్టర్ తో ఇసుక తరలింపు చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే మాకు మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి, హైతాబాద్ గ్రామ వాసి సుధా యాదయ్య తెలుసు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. మరి ఎప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి



**నల్లబెల్లి : మార్చి 16 :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా గోడ పత్రికలను పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య గారి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాహెబ్ హాజరై మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ ఓంకార్ గారు సమాజంలో నెలకొన్న ఆర్థిక అసమానతలను, అంద విశ్వాసాలను తొలగించి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, ఎర్రజెండా నాయకత్వన పేద, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన నిస్వార్ధ రాజకీయ నాయకుడిగా పేరుగాంచారని అన్నారు. వారి నిస్వార్ధ సేవకు ప్రజలు ఆకర్షితులై నర్సంపేట నుండి ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీకి 5 దఫాలుగా శాసనసభకు ఏకధాటిగా పంపించారని, ప్రజలు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని అమరజీవి ఓంకార్ అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజల చేత అసెంబ్లీ టైగర్ గా కీర్తి ప్రతిష్టలను అందుకున్న కమ్యూనిస్టు మేధావి అని వారి సేవలను కొనియాడారు. మార్క్సిస్టు మేధావి ఓంకార్ గారి సేవలను కొనియాడుతూ వారి జయంతి వార్షికోత్సవాలను మే 12-2025 నుండి మే 12-2026 వరకు పార్టీ ఘనంగా నిర్వహిస్తున్నదని అందులో భాగంగానే ఈనెల 17వ తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరుగుతున్న జయంతి ఉత్సవాల సందర్భంగా " చట్టసభలలో ఓంకార్ గారి పాత్ర " అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ గారు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి గౌరవనీయులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గిరిజన మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క మరియు వివిధ వామపక్షాల నేతలు సామాజిక ఉద్యమకారులు హాజరవుతున్నారని, ఈ సదస్సును పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు మేధావి వర్గం హాజరై విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దామ సాంబయ్య, తిరు కోవెల శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు బొద్దుల సమ్మయ్య, కూన సత్యనారాయణ, వావిళ్ళ మల్లయ్య, పుడేటి సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యం: కాగ్ సభ్యురాలు కళ్లేపు శోభారాణి





**మహబూబాబాద్ జిల్లా:15 మార్చి :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలో స్వయం సహాయక సంఘ మహిళలకు మరియు విద్యార్థులకు, టెలికాం వినియోగదారులకు టెలికాం సంబంధిత వినియోగల పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ట్రాయ్ న్యూ ఢిల్లీ వారి సహకారంతో నిర్వహించిన సదస్సులో తెలంగాణ రాష్ట్ర టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ తెలంగాణ రాష్ట్ర కాగ్ సభ్యురాలు కల్లెపు శోభారాణి పాల్గొని మాట్లాడుతూ: భారత ప్రభుత్వం 1997 సంత్సరంలో టెలికామ్ వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా యాక్ట్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ప్రపంచంలోనే మన భారతదేశం రెండవ స్థానంలో ఉంది. మొబైల్ వినియోగదరులు టెలికాం సంస్థల నుండి ఉత్తమ సేవలు పొందెల ఈ తరహా సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. మొబైల్ నెంబర్ పోర్టబిలిటీ పత్రాన్ని 2006 లో తీసుకురావడం జరిగింది. ఇప్పటివరకు 48 కోట్ల మంది వినియోగదారులు వినియోగించుకున్నారు. అవాంచిత కాల్స్ మొబైల్ వినియోగారులకు ప్రధాన సమస్యగా మారడాన్ని ట్రాయ్ గుర్తించి 1909 నెంబర్ కు కాల్ చేసి ఆలాంటి వారిపై పిర్యాదు చేస్తే ఆ నెంబర్ బ్లాక్ చేయడం జరుగుతుంది. 2026 నాటికి అందరు బ్రాడ్ బ్రాండ్ కలిగి ఉండేలా దేశ వ్యాప్తంగా 6 లక్షల గ్రామాల్లో అంతర్జాల సేవలు అందుబాటులోకి తేవడానికి కృషి చేయడం జరుగుతుంది. టెలి మార్కెటింగ్ కాల్స్ ను అడ్డుకోవడానికి డు నాట్ డు డి.ఎన్.డి అనే యాప్ నీ డౌన్ లోడ్ చేసి అందులో తమ నెంబర్ నీ నమోదు చేసుకుంటే అనవసర మైన వ్యాపార సంస్థల కాల్స్ రావు ఒకవేళ కాల్స్ వచ్చినచో సంబంధిత వ్యాపార సంస్థలకు ట్రాయ్ ద్వారా జరిమాన విధించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు టెలికాం రంగంలో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి తమను తాము కాపాడుకునే విధంగా ఉండాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ మోసాలకు గురికావద్దు తెలియని వ్యక్తులు కాలు చేస్తే ఎత్తకూడదు అని డిజిటల్ అరెస్టు పేరుతో వీడియో కాల్ వస్తే భయపడకూడదు ఆన్లైన్ గేమ్ ఆడకూడదు మీ పిల్లలకు యాక్సిడెంట్ అయిందని ఫోన్ వస్తుంది అలాంటి ఫేక్ కాల్స్ మాట్లాడకూడదు ఆన్లైన్లో లోను తీసుకోకూడదు ఓటిపిలు చెప్పొద్దని లింకులు ఫార్వర్డ్ చేయవద్దు ఒకవేళ మీ డబ్బులు పోయినట్లు మీకు మెసేజ్ వస్తే ఒక గంటలోపు 1930 నెంబర్ కి కాల్ చేసి వెంటనే మీరు కంప్లైంట్స్ చేయాలి అని అమే అన్నారు. అనంతరం ప్రతిఒక్కరికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా డి.ఎం.సి ఎర్ర విజయ గారు టీ.ఎం.సీ ఉమా గారు ఏరియా డివిజన్ కౌన్సిలర్ అజయ్ కుమార్, డీ.ఎల్.ఎఫ్ ఆర్.పి లు అరుణ, సుశీల మరియు సంస్థ కో'ఆర్డినేటర్ రియాజ్ , మహిళా సమాఖ్య సభ్యులు, మరియు పెద్ద ఎత్తున టెలికాం వినియోగదారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో భూసారాన్ని కాపాడుకోవాలి...



**పార్వతీపురం మన్యం జిల్లా, మామిడిపల్లి, మార్చి 15** పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు డివిజన్ లో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి పాచిపెంట మండలం ఇటుకవలస గ్రామంలో రానున్న ఎల్నినో దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎటువంటి మోడల్ వేసుకొని పంటలు దిగుబడి సాధించొచ్చు అనే విషయాలపై జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మూడడ్ల శ్రవణ్ కుమార్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రేపటి నుంచి జరగబోయే రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాలు చర్చించడం జరిగింది. ఎల్నినో దృశ్య వర్షాలు ఎక్కువగా పడకపోవచ్చు.... కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని విత్తన గుళికలు తయారీ చేసి రైతులు వేసుకోవాలని, మరియు ఎక్కడైతే వర్షపాతం తక్కువగా ఉంటుందో అలాంటి దగ్గర ఆఫ్ మూన్ మోడల్ ని ఆదివారం ప్రయోగాత్మకంగా రైతు మడిలోని డెమో చేయించి సిబ్బంది అందరికీ కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఆఫ్ మూన్ మోడల్ వేయటం వలన భూగర్భ జలాలను మెరుగుపరుస్తుంది అని నేల ఎరోసిన్ తగ్గించటం విలువైన పై మట్టిని సంరక్షించడం, నీరు భూమిలోనికి చొచ్చుకుపోవడం పొడి మరియు రాళ్లతో ఉన్న నేలలో నీరు నిల్వ ఉంచటం సూక్ష్మ జీవులు పెరిగి నేల సారవంతంగా మారుతుందని పొడి ప్రాంతాల్లో కూడా పంటలు బాగా పెరగటానికి సహాయ పడుతుందని ప్రకృతి వ్యవసాయంలో మూడు వందల అరవై ఐదు రోజులు నేలను పంటలతో కప్పి ఉంచుటకు అనుకూలంగా ఉంటుంది ఇంకా ప్రకృతి వ్యవసాయం చేయటం వలన ఎటువంటి విష రసాయనాలు లేని ఆహారపదార్థాలు ప్రజలకు లభిస్తాయని ప్రజలు ఆరోగ్యం బాగుంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి డిపియమ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కి రైతులకు అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ ఎఫ్ ఏ అన్నపూర్ణ , ఎఫ్ఎమ్ టీలు, ఐసి ఆర్ పీలు, ట్రైనీ ఐసి ఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.




## ఆర్సీబీ అమ్మకంపై హాట్ టాపిక్.. 2 బిలియన్ డాలర్లకు భారీ డీల్, రేసులో కొత్త కంపెనీ!

ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీలలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు ప్రక్రియలో కొత్త అంతర్జాతీయ పెట్టుబడి దిగ్గజం రంగంలోకి దిగింది. స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఇప్పుడు ఆర్సీబీ కొనుగోలు రేసులో ముందుకొచ్చింది. వివరాల ప్రకారం ఈక్విటీ గ్రూప్ సుమారు 2 నుంచి 2.1 బిలియన్ డాలర్ల విలువతో బైండింగ్ బిడ్ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ ఆఫర్ నిజంగా సమర్పిస్తే, ఇప్పటికే అవ్రామ్ గ్లేజర్‌కు చెందిన లాన్సర్ క్యాపిటల్ ఇచ్చిన సుమారు 1.8 బిలియన్ డాలర్ల నాన్-బైండింగ్ బిడ్‌ను సులభంగా అధిగమించే అవకాశం ఉంది.ఆర్సీబీ ఫ్రాంచైజీ ప్రస్తుతం యునైటెడ్ స్పిరిట్ లిమిటెడ్ ఆధీనంలో ఉంది. ఇది ప్రపంచ ప్రముఖ మద్యం సంస్థ డయాగోకు చెందిన భారతీయ విభాగం. 2025 నవంబర్‌లో యునైటెడ్ స్పిరిట్స్ తన నాన్-కోర్ పెట్టుబడులపై వ్యూహాత్మక సమీక్ష చేపట్టింది. ఆ ప్రక్రియలో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని వాటాను విక్రయించాలని నిర్ణయించింది.ఆర్సీఎస్పీఎల్ సంస్థకు ఐపీఎల్‌లో ఆడే ఆర్సీబీ పురుషుల జట్టుతో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ జట్టు కూడా ఉంది. ప్రాథమిక దశలో వచ్చిన నాన్-బైండింగ్ ఆఫర్ల తర్వాత సుమారు 9 నుంచి 10 మంది పెట్టుబడిదారులు తదుపరి దశకు ఎంపికయ్యారని సమాచారం. ఈ జాబితాలో భారతీయ పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. వారిలో అడార్ పూన్‌వాలా, రంజన్ పై వంటి ప్రముఖులు ఉన్నట్లు తెలుస్తోంది.బైండింగ్ బిడ్స్ సమర్పించేందుకు మార్చి 16 చివరి తేదీగా నిర్ణయించారు. మొత్తం అమ్మక ప్రక్రియను మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ విజయవంతమైతే ఆర్సీబీ ప్రపంచ ఫ్రాంచైజీ క్రీడల్లో అత్యంత విలువైన జట్లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఈ పెట్టుబడిదారుల ఆసక్తి ఐపీఎల్ వ్యాపార విలువ ఎంత పెరిగిందో స్పష్టం చేస్తోంది. ఇప్పుడు ఫ్రాంచైజీలు కేవలం క్రికెట్ జట్లు మాత్రమే కాకుండా భారీ మీడియా, బ్రాండ్ వ్యాపార విలువ కలిగిన ఆస్తులుగా మారాయి.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రస్తుతం ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా కొత్త సీజన్‌లో అడుగుపెడుతోంది. జట్టుకు భారీ అభిమాన వర్గం ఉండటంతో పాటు విరాట్ కోహ్లితో ఉన్న దీర్ఘకాల అనుబంధం కూడా ఈ ఫ్రాంచైజీ విలువను మరింత పెంచుతోంది. ఈ కారణాల వల్లే ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఆర్సీబీపై పడింది. వచ్చే కొన్ని రోజుల్లో సమర్పించే బైండింగ్ బిడ్స్ ఈ భారీ డీల్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## ఎల్‌పీజీ గ్యాస్ గురించి 3 రోజుల్లో ప్రభుత్వం తీసుకున్న 10 సాహసోపేతమైన నిర్ణయాలు ఇవే!




మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశమంతటా ఉంది. గత రెండు రోజులుగా ఒకే గ్యాస్ సిలిండర్ కోసం జరుగుతున్న మహాభారతాన్ని దేశం మొత్తం చూస్తోంది. హోటళ్ళు, రెస్టారెంట్లు, టీ, వడ పావ్, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసే చిన్న వ్యాపారులు, రెస్టారెంట్ యజమానులు స్తంభించిపోయారు. గ్యాస్ లేకపోవడంతో చాలా మంది తమ వ్యాపారాలను మూసివేశారు. దీనివల్ల కార్మికులలో నిరుద్యోగ సమస్య ఏర్పడింది. ఇంతలో సామాన్యుల రోజువారీ కష్టాలు మరోసారి పెరిగాయి. సిలిండర్లు బుక్ చేసుకోవడానికి వారు పనిని వదిలి ఏజెన్సీల వెలుపల పొడవైన క్యూలలో నిలబడవలసి వచ్చింది. చాలా మంది తమ ఆకలి, దాహాన్ని మరచిపోయి తమ కుటుంబాలను పోషించుకోవడానికి కష్టపడుతున్నారు. ఇంతలో బ్లాక్ మార్కెటర్లు, మోసగాళ్ళు ఈ ఆడంబరాన్ని వదిలేశారు. కానీ ఈ రకమైన కార్యకలాపాలను అరికట్టడానికి, సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి మోడీ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంది. భారతదేశంలో సంక్షోభం ఎందుకు పెరిగింది?భారతదేశం తన శక్తి కోసం విదేశీ వనరులపై ఆధారపడి ఉంది. భారతదేశం సౌదీ అరేబియా, ఇరాక్, ఖతార్, యుఎఇ నుండి రోజుకు 2.5-2.7 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేస్తుంది. భారతదేశ ఎల్పీజీలో 55%, 30% కూడా ఈ దేశాల నుండే వస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం హోర్ముజ్ జలసంధి ద్వారా షిప్పింగ్‌ను నిలిపివేసింది. ఇది ఎల్పీజీ, ఇంధన సరఫరాను ప్రభావితం చేసింది. దీని వలన ధరలు భారీగా పెరిగాయి. మార్కెట్లో గ్యాస్ కొరత ఉంది.దేశవ్యాప్తంగా ఉన్న శుద్ధి కర్మాగారాలను ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. ప్రైవేట్, ప్రభుత్వ చమురు ఉత్పత్తి సంస్థలు దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలని కోరారు. ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. సరఫరా త్వరలోబ్లాక్ మార్కెట్‌ను నిరోధించడానికి, బ్రోకర్లపై కఠినంగా వ్యవహరించడానికి దేశవ్యాప్తంగా ఎస్మా అమలు చేసింది కేంద్రం. ఒక కఠిన చర్య పునరుద్ధరించనున్నారు.నిల్వలను అరికట్ట డానికి, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, బుకింగ్ గడువును పెంచారు. గ్యాస్ బుకింగ్‌ల మధ్య విరామం 21 రోజుల నుండి 25 రోజులకు పెంచింది కేంద్రం. అందుకే ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువసార్లు గ్యాస్ బుక్ చేసుకోలేరు. అవసరమైన వారికి గ్యాస్ లభిస్తుంది.

## రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడొద్దు




ఐదు సార్లు టైటిల్ గెలిచిన ముంబై ఇండియన్స్ జట్టు ఐపీఎల్ 2026లో ఫేవరెట్ టీమ్‌గా బరిలోకి దిగబోతోంది. బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండర్లతో టైటిల్ దిశగా ఎంట్రీ ఇవ్వనుంది. అయితే ఈ సీజన్‌లో సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించొద్దంటూ టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సూచించాడు.గత రెండు ఐపీఎల్ సీజన్లలో రోహిత్ ఎక్కువగా బ్యాటింగ్ కోసం మాత్రమే మైదానంలోకి వచ్చాడు. ఫీల్డింగ్ సమయంలో ఎక్కువగా డగౌట్‌లో కూర్చున్న సందర్భాలు కనిపించాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయని హర్భజన్ అభిప్రాయపడ్డాడు. గత ఏడాది నుంచి రోహిత్ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాడు. బరువు తగ్గి ప్రస్తుతం తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఫిట్‌నెస్‌లో ఉన్నాడని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత అతని భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు వచ్చాయి. ముఖ్యంగా అతను ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ వరకు ఆడగలడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆ విమర్శలకు రోహిత్ తన ప్రదర్శనతోనే సమాధానం ఇచ్చాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలతో జరిగిన వన్డే సిరీస్‌లలో అద్భుతంగా పరుగులు సాధించి విమర్శకుల నోర్లు మూయించాడు. ఈ నేపథ్యంలో రాబోయే ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ ఎలా ఆడతాడన్నదిపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.హర్భజన్ మాట్లాడుతూ "గత రెండు సీజన్లలో రోహిత్ శర్మ ను కేవలం బ్యాటింగ్ కోసం మాత్రమే ఉపయోగించారు. కానీ అతను జట్టుకు ఇచ్చిన నాయకత్వం దృష్ట్యా అతను మైదానంలో ఉండాలి. కఠిన పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవాల్సినప్పుడు కెప్టెన్‌కు మద్దతు అవసరం ఉంటుంది. ఆ సమయంలో హార్దిక్ పాండ్యాకు రోహిత్ శర్మ సలహాలు ఎంతో ఉపయోగపడతాయి" అని జియో హాట్‌స్టార్‌లో వ్యాఖ్యానించాడు.ఇదే అభిప్రాయాన్ని మాజీ భారత ఓపెనర్ ఆకాశ్ చోప్రా కూడా వ్యక్తం చేశాడు. ప్రస్తుతం రోహిత్ తన కెరీర్‌లో అత్యుత్తమ ఫిట్‌నెస్‌లో ఉన్నాడని, అతన్ని పూర్తిస్థాయి మ్యాచ్‌లో ఉపయోగించుకోవాలని సూచించాడు. "ఒక ఆటగాడు ఫిట్‌గా ఉంటే అతను మొత్తం మ్యాచ్ ఆడాలి. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓపెనర్‌గా ఉండే ఆటగాడు డగౌట్‌లో 20 ఓవర్లు కూర్చోవడం సరైంది కాదు" అని చోప్రా పేర్కొన్నాడు.ఇక ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 29న మూడు సార్లు ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌జట్టుతోఆడనుంది.

## ఈ పని చేస్తేనే మీ అకౌంట్లోకి డబ్బులు తప్పనిసరి చేసిన కేంద్రం




దేశంలోని ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఊరట కలిగించేలా ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఈపీఎఫ్‌వో సేవలన్నీ ఆటోమేషన్ పద్ధతిలో జరగనున్నాయి. మాన్యువల్ జోక్యం ఇక తగ్గనుంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మాన్యువల్ విధానాన్ని ఇక స్వస్తి పలకాలను, ఆటోమేషన్ పద్ధతిలో పీఎఫ్ సేవలు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం పీఎఫ్ ఖాతాదా రులందరూ తప్పనిసరిగా కేవైసీ సమర్పించాలని సూచించింది. కేవైసీ సమర్పించిన చందాదారులకు సేవలు ఆటోమేటిక్‌గా కొత్త పద్ధతిలోకే మారిపోతాయి. ఈ మేరకు అందరూ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని ఈపీఎఫ్‌వో ఆదేశించింది. ఆటోమేషన్ పద్ధతి అమలుకు సన్నద్ధం కావాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని యంత్రాగాన్ని ఈపీఎఫ్‌వో ఆదేశించింది.క్లెయిమ్ ఆటో సెటిల్మెంట్ఇప్పటివరకు ఈపీఎఫ్‌వో క్లెయిమ్స్ మాన్యువల్ విధానంలో జరిగేవి. ఖాతాదారుడు ఈపీఎఫ్‌వో పోర్టల్ లేదా ఉమాంగ్ యాప్‌కి వెళ్లి క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకోని అవసరమైన ఆధారాలు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ వంటివి అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం అధికారులు వివరాలు పరిశీలించిన సరిగ్గా ఉంటే క్లెయిమ్ ప్రాసెస్ చేసేవారు. అధికారుల పరిశీలనకు చాలా టైమ్ పట్టేది. ఇక మధ్యలో సెలవు దినాలు వస్తే అధికారులు అందుబాటులో ఉండరు గనుక క్లెయిమ్ ప్రాసెస్ ఆలస్యమయ్యేది. దీని వల్ల ఖాతాదారులకు ఆలస్యంగా నగదు అందేవి. ప్రస్తుతం ఉన్న మాన్యువల్ పేపర్ ప్రాసెస్, అధికారుల ఆమోదం లాంటివి ఇక నుంచి అవసరం లేదు. ఇక నుంచి అధికారుల పరిశీలన అవసరం లేకుండా ఆటోమేటిక్‌గా క్లెయిమ్ ప్రాసెస్ జరిగే వ్యవస్థను ఈపీఎఫ్‌వో అభివృద్ధి చేస్తోంది. ఇది జరిగితే క్లెయిమ్ వేగవంతంగా పరిష్కారం అవుతాయి.ఆధార్, బ్యాంక్ కేవైసీ తప్పనిసరి అయితే వినియోగదారులు వేగంగా ఆటోమేషన్ పద్ధతిలో క్లెయిమ్స్ పొందాలన్నా లేదా ఇతర పీఎఫ్ సేవలు వినియోగించుకోవాలన్నా కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. ఇందుకోసం బ్యాంక్, ఆధార్ కేవైసీ ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఖాతాదారులందూ ఈ పనిని వెంటనే పూర్తి చేయాలని సూచించింది. ఇది పూర్తి చేసినవారికి సిస్టమ్‌నే క్లెయిమ్‌ను ప్రాసెస్ చేస్తోంది. అలాగే ఈమెయిల్స్, ఎస్ఎంఎస్ వంటి అప్డేట్స్ అందుతాయి. అటు ఇనాపరేటివ్ ఖాతాలకు చెక్ పెట్టాలని ఈపీఎఫ్‌వో భావిస్తోంది. అందులో భాగంగా రూ.వెయ్యి కంటే తక్కువ నగదు కలిగిన ఇన్‌ఆపరేటివ్ ఖాతాలకు ఆటోమేటిక్‌గా క్లెయిమ్ చేయనుంది. వారి ఖాతాల్లో వీటిని జమ చేయనుంది. త్వరలో ఇవి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు.

## జింబాబ్వే బౌలర్ ముజరబానీపై పీసీబీ లీగల్ చర్యలు




జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ చర్యలకు సిద్ధమవుతోంది. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చేరడమే దీనికి కారణంగా పేర్కొంది. ముజరబానీ ముందుగా ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. గాయపడిన షమార్ జోసఫ్ స్థానంలో అతన్ని రీప్లేస్‌మెంట్‌గా ఎంపిక చేశారు.పాకిస్తాన్ సూపర్ లీగ్ మార్చి 26 నుంచి మే 3 వరకు జరగనుంది. అయితే ఆ టోర్నీకి ముందు ముజరబానీ ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకుని ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అతన్ని రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా ఎంపిక చేసింది. ముందుగా ఆ జట్టులో ఉన్న ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను బీసీసీఐ సూచనల మేరకు విడుదల చేసిన తర్వాత ముజరబానీని తీసుకున్నారు.ఈ నిర్ణయం పీసీబీని తీవ్రంగా ఆగ్రహానికి గురిచేసింది. ఇప్పటికే కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించడం వల్ల అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పీసీబీ సిద్ధమవుతోంది. ఇలాంటి సంఘటన వరుసగా రెండో ఏడాది చోటు చేసుకోవడం గమనార్హం. గత సీజన్‌లో కూడా ఒక ఆటగాడు పీఎస్ఎల్ ఒప్పందాన్ని రద్దు చేసి ఐపీఎల్‌లో చేరాడు.దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్‌ను అప్పట్లో పెషావర్ జట్టు డైమండ్ పిక్‌గా ఎంపిక చేసింది. అయితే తర్వాత అతను ముంబై ఇండియన్స్ జట్టులో ఆఫర్ రావడంతో పీఎస్ఎల్ డీల్ బ్రేక్ చేసి ఐపీఎల్‌కు వచ్చాడు. దీంతో అతను పీఎస్ఎల్ నుంచి తప్పుకున్నందుకు ఒక సీజన్ నిషేధాన్ని ఎదుర్కొన్నాడు. ఈ చర్య ద్వారా పీసీబీ ఒప్పంద ఉల్లంఘనపై కఠిన వైఖరిని చూపించింది.ఇక ముజరబానీ విషయానికి వస్తే, ఇటీవల జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో అతను అద్భుత ప్రదర్శన చేశాడు. జింబాబ్వే జట్టు సూపర్ 8 దశకు చేరుకోవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో ముజరబానీ ఆరు మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసి అత్యుత్తమ బౌలర్లలో ఒకరిగా నిలిచాడు. ముఖ్యంగా ఆస్ట్రేలియాపై జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసి జట్టుకువిజయంఅందించాడు.ఈ సంఘటన అంతర్జాతీయ క్రికెట్ బోర్డులుప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న టీ20 లీగ్‌ల మధ్య పెరుగుతున్న పోటీని కూడా స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం వివిధ దేశాల్లో జరిగే లీగ్‌ల షెడ్యూల్స్‌తో పారితోషికం ఉన్న లీగ్‌లను ఎంచుకునే పరిస్థితి ఏర్పడుతోంది.

## స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు. 9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.



సినీ రంగుల ప్రపంచంలో హీరోయిన్లు ఎదుర్కొనే కష్టాల గురించి చెప్పక్కర్లేదు. కెరీర్ మొదట్లో అవకాశాల ప్రయత్నంలో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదురవుతుంటాయి. అలాగే ఎంతో శ్రమించినా.. వరుస సినిమాలతో అలరించినప్పటికీ ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం రాదు. అలాగే కెరీర్ మొదట్లో చేసిన పాత్రలు తమ కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుంటాయి. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.అయితే తన కెరీర్ మొదట్లో ఓ హీరోతో లిప్ లాక్ సీన్స్ చేయడంతో తన తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దీంతో తానూ చేయబోయే ప్రాజెక్టులలో అలాంటి సీన్స్ చేయకూడదని తన పేరెంట్స్ కండీషన్ పెట్టారని.. తాను అందుకెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ. లిప్ లాక్ సీన్స్, రొమాంటిక్ సన్నివేశాలలో నటించనని చెప్పడంతో ఎన్నో అవకాశాలు కోల్పోయానని అన్నారు. చాలా ఆఫర్స్ కోల్పోవడంతో.. చివరకు తన తల్లిదండ్రులను ఒప్పించానని.. ఆ తర్వాత సినిమాల్లో లిప్ లాక్, రొమాంటిక్ సీన్స్ చేశానని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ మృణాల్ ఠాకూర్. హిందీలో కుంకుమ భాగ్య సీరియల్ ద్వారా ఫేమస్ అయిన ఆమె..ఆ తర్వాత హిందీలో కథానాయికగా మారింది. లవ్ సోనియా సినిమాతో నటిగా మారిన ఆమె.. తర్వాత ధమాకా,

## కొంపముంచిన లిప్ లాక్ సీన్స్.. దెబ్బకు స్టార్ హీరోయిన్ ఆశలు గల్లంతు.

## మృణాల్ ఠాకూర్




## యూట్యూబ్‌లో దూసుకుపోతున్న దీవానా టీజర్.. చిన్న సినిమాకు ఊహించని రెస్పాన్స్..

తెలుగు సినీరంగంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వస్తున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఎలాంటి అంచనాలు, హడావిడి లేకుండా తెరకెక్కించిన పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో మారుమోగుతున్న సినిమా పేరు దీవానా. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో హర్షిత్, స్నేహ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా యూట్యూబ్ లో దూసుకుపోతుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఊహించని రెస్పాన్స్ వచ్చింది. అమ్మాయిలు ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారు .. నా దృష్టిలో ఆ అమ్మాయి మాత్రమే అందంగా ఉంటుంది అని వచ్చే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ టీజర్ ఇప్పుడు యూత్ ను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సినిమాతో హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై వెండితెరపై తమ టాలెంట్ నిరూపించుకోనున్నారు. సినిమాలో హర్షిత్ రెడ్డి లుక్స్, యాక్టింగ్ చూస్తేంటే నటుడిగా తనదైన ముద్ర వేయడం ఖాయమని తెలుస్తోంది. తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పుడు మరింత ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఈశ్వర్ చంద్ సంగీతం అందించారు. ఈ సినిమాకు గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేయాలని భావిస్తుంది.ఈ సినిమాను నిజమైన లోకేషన్లలో షూటింగ్ చేయడం.. అలాగే హీరో నుంచి సినిమాలో ప్రతి పదం పక్కా తెలంగాణ భాష కావడంతో జనాలకు తొందరగానే రీచ్ అయ్యేలా కనిపిస్తుంది. పల్లెటూరిలో ఉండే ప్రేమ.. వ్యత్యాసాన్ని ఈ సినిమా ద్వారా మరోసారి చూపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా టీజర్ దూసుకుపోతుంది.




## అల్లు సినిమాస్ లోపల ఎలా ఉందో చూశారా

ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను 'అల్లు సినిమాస్' హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. హైదరాబాద్‌కు ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. నగరంలో తొలి డాల్బీ సినిమా థియేటర్ వచ్చింది. హైదరాబాద్‌లోని కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో ఉన్న నాలుగు స్క్రీన్‌ల అల్ట్రా-లగ్జరీ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌ను ప్రారంభించినట్లు అల్లు ఎంటర్‌టైన్‌మెంట్ గర్వంగా ప్రకటించింది. ఇకపై ల్యాండ్‌మార్క్ వినోద గమ్యస్థానంగా అల్లు సినిమాస్ మారనుంది. హైదరాబాద్‌ను అల్లు సినిమాస్ వరల్డ్ సినిమా మ్యాప్‌లో సరికొత్త స్థాయిలోని నిలబెడుతుంది. హైదరాబాద్‌లో మొట్టమొదటి డాల్బీ సినిమా, ప్రపంచంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌లలో ఒకటిగా 'అల్లు సినిమాస్' రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా ఎంటర్టైన్మెంట్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది. ప్రేక్షకులకు ఈ 'అల్లు సినిమాస్' అత్యాధునిక సాంకేతికత, లగ్జరీ, సౌకర్యవంతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంది. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి అల్లు అరవింద్ మీడియాతో ముచ్చటించారు. అల్లు సినిమాస్ ప్రారంభోత్సవ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ .. 'రెండేళ్లు కష్టపడి 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. 'అల్లు సినిమాస్'ను నిర్మించడానికి మూడు కారణాలున్నాయి. యూవీ వంశీ సూళ్లూరుపేటలో లగ్జరీ థియేటర్‌ను కట్టారు. ఆ థియేటర్లో సినిమాని చూడటానికి పక్క ఊర్ల నుంచి కూడా జనాలు వస్తున్నారు. అది చూసి నాకు కూడా ఓ లగ్జరీ థియేటర్ కట్టాలని అనిపించింది. మిషన్ ఇంపాజిబుల్ 6 కోసం ఓ పెద్ద పారిశ్రామికవేత్త ఐమ్యాక్స్ లార్జ్ స్క్రీన్‌లో టికెట్లు కావాలని, పిల్లలు గోల చేస్తున్నారని, కచ్చితంగా టికెట్లు కావాలని అడిగారు. ఆ టికెట్లు నేను ఆయనకు ఇవ్వడంతో చాలా సంతోషించారు. అంటే పిల్లలు కేవలం సినిమాని చూడకుండా, దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయాలని అనుకుంటున్నారు. ఆ ఎక్స్‌పీరియెన్స్ కోసం ఎంతైనా ఖర్చు పెట్టేందుకు ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. అప్పుడు నాకు కొన్ని ఐడియాలు వచ్చాయి. లార్జ్ ఫార్మాట్, కొత్త ఎక్స్‌పీరియెన్స్ కోసం ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు. అలా మా 'అల్లు సినిమాస్' మొదలైంది. సింగిల్ స్క్రీన్లలో వస్తున్న ఎక్స్‌పీరియెన్స్ ఇప్పుడు జనాలకు సరిపోవడం లేదు. అందుకే ఎక్కువగా మల్టీ ప్లెక్స్‌లకు వస్తున్నారు. సినిమా కంటే.. సినిమాని ఎక్స్‌పీరియెన్స్ చేసేందుకు జనాలు ఎక్కువగా టే ఎక్కువ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వాలని 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. డాల్బీలో సినిమా చాలా కొత్తగా కనిపిస్తుంది, వినిపిస్తుంది. డాల్బీలోకి మారిన సినిమా విజువల్ పరంగా, సౌండ్ పరంగా అద్భుతంగా ఉంటుంది. 2024లో మేం డాల్బీని సంప్రాదించాం. డాల్బీ సినిమాస్ ఇండియా ప్రతినిధి రాజ్ మాకు ఎంతో సహకరించారు. అమెరికా, జర్మనీ, ఇండియన్ టీం ఇలా అందరం కలిసి ఓ డెబ్బై సార్లు జూమ్ కాల్స్‌లో కలిసి ఉంటాం. ఈ స్క్రీన్‌లో 78 స్పీకర్లు, 165 సౌండ్ ఔట్ లెట్లను బయటకు కనిపించకుండా అమర్చారు. జర్మనీ టీం ఈ స్క్రీన్‌ను చూసి ఆశ్చర్యపోయారు. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి మీడియానే జనాల్లోకి తీసుకెళ్లాల'ని అన్నారు.

## చేసింది నాలుగు సినిమాలు అన్నీ అట్టర్ ప్లాప్



నటిగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో సినీరంగంలోకి అడుగుపెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. అయితే కొందరు ఒక్క సినిమాతోనే సెన్సేషన్ కాగా.. మరికొందరు మాత్రం అనుహ్యంగా కనిపించకుండా పోయారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. తర్వాత పత్తా లేకుండా పోయింది.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్లప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్లప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది.ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది.ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి. ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి.

## నువ్వుంటే నా జతగా సీరియల్ ఆగిపోవడానికి కారణం ఆమెనే.



సాధారణంగా బుల్లితెరపై తెలుగు అమ్మాయిలు, అబ్బాయిలు హీరోహీరోయిన్లుగా కనిపించడం చాలా అరుదు. ఇప్పుడు తమిళం, కన్నడ సెలబ్రెటీలు మాత్రమే తెలుగులో అత్యధికంగా సీరియల్స్ చేస్తున్నారు. అలాంటి వారి పోటీని తట్టుకుని తనకంటూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు అర్జున్ కళ్యాణ్. చాలా సంవత్సరాలుగా ఇండస్ట్రీలో ఉన్నాడు. ఇటీవల నువ్వుంటే నా జతగా సీరియల్ ద్వారా మరోసారి ప్రేక్షకులను అలరించారు. అయితే మంచి టీఆర్పీ రేటింగ్ ఉన్న సమయంలోనే ఈ సీరియల్ ను ఆపేశారు మేకర్స్. ఇందుకు గల కారణాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు అర్జున్ కళ్యాణ్. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రయాణం, ముఖ్యంగా నువ్వుంటే నా జతగా సీరియల్ లోకి ప్రవేశించడానికి గల కారణాలు, దాని అనుభవాలు, సీరియల్ అకస్మాత్తుగా ముగియడానికి దారితీసిన పరిస్థితుల గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. తాను మొదట సినిమాలపైనే పూర్తి దృష్టి సారించానని, ఆ క్రమంలో ఆరు, ఏడు టాప్ సీరియల్ ఆఫర్లను తిరస్కరించానని తెలిపారు. తన సినిమా కుషి సరైన రీతిలో విడుదల కాకపోవడం, ప్రమోషన్లు చేసినా ఆదరణ దక్కకపోవడంతో నిరాశ చెందానని చెప్పారు.

## వీకెండ్ స్పెషల్.. ఓటీటీల్లోకి వచ్చేసిన కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లివే



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల థియేటర్లు ప్రేక్షకులు లేక బోసిపోతున్నాయి. పెద్ద సినిమాలు రిలీజ్ కాకపోవడం, చిన్న సినిమాలు వచ్చినా ఆకట్టుకోకపోవడంతో ఈ పరిస్థితి కొనసాగుతోంది. అయితే వచ్చే వారం విడుదలవుతోన్న పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ పైనే భారీ అంచనాలు ఉన్నాయి. దీంతో ఈ శుక్ర వారం (మార్చి13) థియేటర్లలో ఎలాంటి సినిమాలు రిలీజవ్వలేదు. అయితే ఓటీటీలో మాత్రం ఆకట్టుకునే సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వచ్చేశాయి. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విశ్వక్ సేన్ ఫంకీ, సంతోష్ శోభన్ కపుల్ ఫ్రెండ్లీ సినిమాలు ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తున్నాయి. అలాగే వివిధ భాషలకు చెందిన డబ్బింగ్ సినిమాలు, సిరీస్ లు కూడా ఓటీటీలో అలరిస్తున్నాయి. మరి ఈ వీకెండ్ లో ఏయే ఓటీటీలో ఏయే సినిమా, వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అవుతుందో తెలుసుకుందాం రండి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com